
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 24, మే 2025 | 16 పేజీలు



## రైతులను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

8వ పేజీలో..



# ఫలించిన.. పోరాటం

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయాలని కొంతకాలంగా తాజా మాజీ సర్పంచులు ఆందోళనలు చేపట్టారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారు. బడ్జెట్ సమస్య కారణంగా ప్రభుత్వము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా పెండింగ్ పెట్టింది. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రెండు సంవత్సరాలుగా బిల్లులు మంజూరు చేయాలని చేశారు ఆందోళనలు చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులను కలిశారు. విజ్ఞాపనలు చేశారు. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామపంచాయతీలు వచ్చాయి. అయినప్పటికీ తాజా మాజీ సర్పంచులు తమ జిల్లా, రాష్ట్రస్థాయి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. సుదీర్ఘ పోరాటం చేశారు. ఎట్టకేలకు పోరాటానికి ఫలితం దక్కింది. ప్రభుత్వము ముందుగా పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు గాను 153 కోట్లు మంజూరు చేసింది.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ముందుగా పది లక్షల వరకు బిల్లులు చెల్లించనున్నారు. ఆ తర్వాత మిగిలిన బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 2024 ఆగస్టు వరకు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లించనున్నారు. ఆ తర్వాత మిగిలిన బకాయి బిల్లులు చెల్లించనున్నారు.

- ఎట్టకేలకు పెండింగ్ బిల్లులు విడుదల
- చేసిన పనులన్నింటికీ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్
- ముందుగా రూ. 153 కోట్లు విడుదల
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బకాయి బిల్లులు

వాస్తవంగా పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలంటే 1200 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని సర్పంచ్ ల సమాఖ్య అంటుంది. పూర్తిగా పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తమవుతుంది.

2లో..

# అధ్వాన స్థితికి ఆర్ 3 కాల్వ



- మురుగు కాలువగా మారిన సాగు కాల్వ
- నిధులు మంజూరైనాచేపట్టని ఆధునికీకరణ పనులు

వివరాలు 9లో..

నేరేడుచర్ల, ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్ పహాడ్ మేజర్ అనుబంధ ఆర్ 3 కాలువ చెత్త చెదారం





# ఫేలం వేసిన ధాన్యాన్ని మింగిన.. మిల్లర్లు

- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ప్రభుత్వ ఖజానాకు తూట్లు..
- గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి - ప్రభాతవార్త

అధికారుల కళ్లు కప్పి కొంతం మంది మిల్లర్లు రూ.వందల కోట్ల విలువచేసే ధాన్యంను మింగిన గనులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లేకపోలేదు. వాస్తవంగా గత ప్రభుత్వం ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.వేల కోట్ల విలువచేసే ధాన్యంను మిల్లర్లకు ఫౌర సరఫరాల శాఖ ఎగుమది చేసింది. కాగా మిల్లుల్లో దిగిమతి చేసుకున్న ధాన్యంకు ఈ టెండర్ ద్వారా క్వింటాలు ధాన్యంను రూ.1991 ద్వారా విక్రయించింది. విక్రయించిన ధాన్యంను టెండర్ నిర్వాహకులు మూడు నెలల్లోగా ఎగుమతి చేసుకునేలా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ధాన్యంను తరలించడానికి వేళం నిర్వాహకులు మిల్లుల వద్దకు వెళ్లితే ధాన్యం లేకపోవడంతో ఒక్కింత గందరగోళానికి గురయ్యారు.

2లో..

# బదిలీలకు పచ్చజెండా

- ప్యాక్స్ సీఈవోలతో పాటుస్టాఫ్ అసిస్టెంట్లకు బదిలీ రంగ సిద్ధం
- ఏళ్లుగా తిష్టవేసిన వారికి స్థానచలనం
- నేడో.. రేపో డీఎల్ ఎస్ సమావేశం

2లో..



## ఫలించిన పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

జూలై, ఆగస్టు మాసాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆ తర్వాత మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలపై ప్రభావం పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులు మంజూరు చేసింది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి వెనకపట్టుబడుతుంది. ఇప్పటికే సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీల నిర్వహణ నడుస్తుండడంతో నిధుల సమస్యతో అభివృద్ధి ముందుకు సాగడం లేదు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో తాజా మాజీ సర్పంచులు బకాయి బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలైన తాజా మాజీ సర్పంచులు ఇప్పటికీ తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారు. బిల్లులు చెల్లించినప్పటికీ లాభాలు రాకపోగా నష్టమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచులుగా ప్రజలకు సేవ చేయాలని అనుకున్నానే తప్ప అప్పుల పాలవుతామని ఊహించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూర్తిగా బకాయి పడ్డ బిల్లులన్నీ చెల్లిస్తేనే తమ ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాజా మాజీ సర్పంచులు అంతగా ఆసక్తి చూపటం లేదు. చేసిన పనులకు బిల్లులు నెలల తరబడి రాకపోవడంతో రాజకీయాల పట్ల అంతగా ఆసక్తి చూపటం లేదు.

## వేలం వేసిన ధాన్యంను మింగిన మిల్లర్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నెలకొంది. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 40 మిల్లుల వద్ద లక్షా 86 వేల 181 మెట్రిక్ టన్నుల ధాన్యంను 2022-23 రబీ సీజన్‌లో ఎగుమతి చేయగా లక్షా 53 వేల 867 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సంబంధించిన బియ్యంను సిఎంఆర్ రూపకంగా ఎగుమతి చేయగా, మరో 32,141 మెంట్రిట్ టన్నుల ధాన్యంను సంబంధిత సిఎంఆర్‌ను ఎగుమతి చేయాల్సి ఉంది. సుమారుగా దీని విలువ రూ.71 కోట్లు ఉంటున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అదే సూర్యాపేట జిల్లాలో 69 మిల్లులకు 2 లక్షల98 వేల 259 మెట్రిక్ టన్నుల ధాన్యంను మిల్లులకు ఎగుమతి చేస్తే సిఎంఆర్ రూపకంగా కేవలం 59847 మెట్రిక్ టన్నుల ధాన్యంను సిఎంఆర్ రూపకంగా బియ్యంను ఎగుమతి చేయగా, మరో 2 లక్షల 38 వేల 411 మెట్రిక్ టన్నుల దాన్యంకు సంబంధించిన సిఎంఆర్ ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది. దీని విలువ సుమారుగా రూ.524 కోట్ల పైచిలుకు ఉంటుందని సివిల్ సప్లై శాఖ అంచనా వేసింది. నల్లగొండ జిల్లా పరిధిలో 130 మిల్లులకు 3 లక్షల 4 వేల 833 మెట్రిక్ టన్నుల ధాన్యంను ఎగుమతి చేస్తే సిఎంఆర్ రూపకంగా 1 లక్షా 92 వేల 653 మెట్రిట్ టన్నుల ధాన్యంను ఎగుమతి చేసింది. మరో 1లక్షా 12 వేల 180 మెట్రిక్ టన్నుల ధాన్యంకు సిఎంఆర్ ఇవ్వాల్సి ఉంది. దీని విలువ సుమారుగా రూ.247 కోట్లు ఉంటుందని సంబంధిత అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వేలం వేసిన ధాన్యం మిల్లుల్లో మాయం చేసిన కొంత మంది మిల్లర్లు మాయాజాలం ప్రదర్శిస్తున్నా మింగిన బియ్యంను కక్కించాల్సిన సంబంధిత అధికారులు మీనామేశాలు వేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రూ.వందల కోట్ల విలువచేసే ధాన్యంను సిఎంఆర్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చూపుతున్న అక్రమార్కులపై ఆర్ఆర్ యాక్టు ఉపయోగించాల్సిన ఉన్నతాధికారులే క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోతున్న తీరు పట్ల అనేక అనుమానాలకు ఆవిస్తుంది. ముచ్చటగా మూడేళ్ల గడిచిపోతున్నా సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో రూ.వందల కోట్ల విలువచేసే ధాన్యంను మింగిన మిల్లర్లపై చర్యలు తీసుకోకపోతం డటంతో ఇతర జిల్లాల్లో కొంత మంది మిల్లర్లు అదే దోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 40 మిల్లులు ఉండగా అందులో పది మిల్లులు వంద శాతం ధాన్యంకు సంబంధించిన సిఎంఆర్ ఎగుమతి చేసినప్పటికీ నాలుగు మిల్లులు మాత్రం మూడేళ్ల గడిచిపోతున్నా 2022-23 యాసంగి సీజన్‌లో దిగుమతి చేసుకున్న ధాన్యంకు గింజ బియ్యం కూడా సిఎంఆర్ ఇవ్వకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రూ.కోట్ల విలువచేసే ధాన్యంను మాయం చేసిన అక్రమార్కులపై కొరడా ఝులిపించడంతో పాటు దారి మళ్లించిన ధాన్యం డబ్బులను కక్కించేందుకు ఆర్ఆర్ యాక్టును ఏ మేరకు అమలు చేసి ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడిచిన అక్రమార్కులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.



# రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన బిఆర్ఎస్

**ఏడు లక్షల కోట్లు రాష్ట్రానికి అప్పు...**

**ఏడాదికి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు**

**ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ. ఎమ్మెల్యే**

**సత్తుపల్లి మే 23 ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పేరుతో లక్షలాది రూపాయలు దోసుకున్నారు తప్ప అభివృద్ధి చేసింది శూన్యం అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాంరెడ్డి అన్నారు . సత్తుపల్లి మెట్ట ఆంజనేయస్వామి గుడి సమీపంలోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో పట్టణ, మండల స్థాయి, లోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మాట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి చేతుల మీదగా ఇళ్లపట్టాలను అందచేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ అధికారాన్ని అడ్డు పెట్టుకొని బిఆర్ఎస్ లక్షల రూపాయలు దోసుకొని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అప్పులను తీర్చుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు చొప్పున రాష్ట్రంలో ప్రతి యాట నాలుగున్నర లక్షలు ఇల్లు పేదవాళ్ళకే ఇవ్వటానికి బ్రోహత్తర్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీ అన్నారు. సన్న ధాన్యం బోనస్కు ప్రతి యాట 1200 కోట్ల రూపాయలు, రైతులకు రుణమాఫీ పేరుతో 60 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందనిఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ ఇచ్చేటప్పుడు లబ్ధిదారులకు ఎంత విస్తీర్ణంలో ఇల్లు కట్టాలో అన్నది స్పష్టంగా ఆ శాఖ అధికారులు వివరించాలని ఎంపీ అధికారులకు సూచించారు. గత 10 ఏళ్ల టిఆర్ఎస్ కాలంలో నియోజకవర్గంలో 150 గ్రామాల్లో కేవలం 2000 లోపు మాత్రమే ఇల్లు ఇచ్చారని అవి కూడా నాసిరకంతో నిర్మించారని నేడు నియోజకవర్గంలో ఏడాదికి 3500 ఇల్లు చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలనలో పేద వాడి సొంతింటి కల నెరవేర్చటం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. గతంలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పథకాలు నేడు ఇందిరమ్మ పాలనలో వాటి కావాల్సిన నిధులు మంజూరు చేయించి పథకాలు పూర్తి చేయిస్తున్నామని అన్నారు. పట్టణంలో 400 ఇల్లు, మండలంలోని పలు గ్రామాల్లోని లబ్ధిదారులకు 500 ఇల్లు చొప్పున మహిళల కు పట్టాలు ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామని ఆమె అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికిఅధికారుల సమక్షంలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు ఇస్తుంటే 10 ఏళ్లలో చెయ్యలేనిచేతగాని ప్రతిపక్షం లంచాలుతీసుకొని చేస్తుందని లేనిపోని విమర్శలు చేస్తుందని దమ్ముంటే నిరూపించమని వారికి ఎమ్మెల్యే సవాల్ విసిరారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో పేదలకు ఇల్లు ఇచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలనలో మరల పేదలకు ఇస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాడు ఎంపీ రఘురామిరెడ్డికి 60 వేలమెజార్టీ ఓట్లు నియోజకవర్గంలో అందించారని అలాగే నియోజకవర్గంలో స్థానిక సంస్థల్లో కూడా అదే విధంగా అందించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య తాసిల్దార్ పున్నం సత్యనారాయణ ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ కే నరసింహ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ వారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి చల్లగుల్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మినేని ప్రసాద్ పింగళి శామ్యూల్ నరుకుల్లాఅప్పారావు మానుకోట ప్రసాదు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# బదిలీలకు పచ్చజెండా

**భువనగిరి, ప్రభాతవార్త:**

ఏళ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహిస్తున్నవారికి బదిలీలుతప్పవిక... సహకారశాఖలో దశాబ్దాలుగా ఒకే ప్రాంతంలో పని చేస్తున్న సిఇఓలు తోపాటు స్టాఫ్ అసిస్టెంట్లకు బదిలీ జరగనుంది. రాష్ట్రప్రభుత్వం అందుకు సంబంధించిన జీవో నంబర్44 జారీ చేసింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో మూడేళ్లకోసారిబదిలీలు జరుగుతుండగా ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాల(పీఏసీఎస్)లో మాత్రం ఇప్పటి వరకుబదిలీలు లేవు. దీంతో కొందరు సీఈవోలు దశాబ్దాల తరబడి సొసైటీల్లో ఉండి సదరు సొసైటీలను దెబ్బతీయడమే గాక రైతులపేర్లతోరుణాలనుస్వాహాచేశారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయంలో ఉమ్మడి జిల్లాలోపలువురు సీఈవోలు సస్పెండ్ అయిన విష యం తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 107 సహకార కేంద్రాలు ఉన్నాయి .వందేళ్లకు పైచిలుకు చరిత్ర ఉన్న నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని సహకార కేంద్రాల్లో పనిచేసే ఏ ఒక్క సిబ్బందిని అధికారికంగా బదిలీలు చేసిన దాఖలాలు లేవు .ఎట్టకేలకు జీవో 44 కింద ఏళ్ల తరబడి నుంచి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బదిలీ చేయాల్సిన వాతావరణం నెలకొన్నది . కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 ,సూర్యాపేట జిల్లాలో 44 ,నల్గొండ జిల్లాలో 42 చొప్పున ప్రాథమిక సహకార సంఘాలు కొనసాగుతున్నాయి.




ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడంతో అందుకు అనుగుణంగా డీఎల్సి మీటింగ్ నిర్వహించేందుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నిర్వాహకులు కసరత్తు చేస్తున్నారు. రేపో,మాపో అందుకు అనుగుణంగా సమావేశం ఏర్పాటు చేసి సహకార సంఘాల్లో పనిచేసే సిబ్బంది బదిలీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బదిలీలు జరగనుండడంతోసొసైటీలు గాడినపడే అవకాశముంది.పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలే షాడో ఛైర్మన్ లుగా వ్యవహరించరన్న ఆరోపణలు లేకపోలేదు .ప్రతి సొసైటీకి చైర్మన్ ఐదేళ్లపాటు బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.సీఈవోలు మాత్రం ఉద్యోగ విరమణ చేసేంవరకు తమను ఏమీ చేయలేరనే ఆలోచనతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సొసైటీల సీఈవోలతో పాటు స్టాఫ్ అసిస్టెంట్ల బదిలీకి నిర్ణయించింది. మూడు నుంచిఐదేళ్ల సర్వీస్ పూర్తయిన వారిని వెంటనే బదిలీచేయాలని ప్రభుత్వం జీవో జారీచేసింది.మరో రెండు రోజుల్లో జిల్లా స్థాయిలో డిసిసిబి చైర్మన్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో సమావేశ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టెస్కాబ్అధికారులు సొసైటీల్లో పనిచేసే సిబ్బంది బదిలీల ప్రక్రియపై దృష్టి సారించే అవకాశాలు లేకపోలేదు. తాజాగా సీఎంరేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు ఆదేశాల మేరకు అధికారులు బదిలీలకు జీవోనుజారీ చేశారు. ఎస్ఎల్ఎస్ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగాజిల్లాలో డీఎస్ఈసీ సమావేశాన్ని ఉమ్మడి జిల్లాలోనిర్వహిస్తారు. ఈ కమిటీలో డీసీసీబీ చైర్మన్ పాటు డీసీసీబీ సీఈవో, డీసీవో, నాబార్డు, జిల్లాసహకార కేంద్ర బ్యాంకు అధికారులు ఉంటారు.వాస్తవానికి ఈ కమిటీ ఎప్పటికప్పుడూ సొసైటీల్లోచైర్మన్లు, సీఈవోలకు ఇబ్బందులు వచ్చినప్పుడుసమన్వయపర్చడం, అవసరమైతే సీఈవోను బదిలీచేయడం వంటివి చేయాలి.దశాబ్దాలుగా సీఈవోలబదిలీల విషయంలో టెస్కాబ్ నిర్ణయం తీసుకోకపోవడం, డీఎల్ఎస్ఈఎస్ సమావేశాలు నిర్వహించపోవడంతో ఇంతకాలం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని కొంతమంది సీఈవోలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు.

## విద్యుత్ షాక్ తో ఐదు గేదెలు మృతి

రామన్నపేట, మే23 ప్రభాతవార్త



మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్ కు గురై ఐదు గేదెలు మృతి చెందాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామస్తులైన జక్కిలి ఐలయ్యకు చెందిన మూడు గేదెలు, జక్కిలి పద్మ కు ఉన్న ఒక గేదె, పోలేపల్లి సత్తయ్య కు చెందిన ఒక గేదె విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఒక్కొక్క గేద లక్ష రూపాయలు నుండి లక్ష యాభైవేల వరకు విలువ చేస్తాయని తెలుపగా, బాధిత రైతులు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తూ తమను ఆదుకోవాలని కోరారు

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

భువనగిరి రూరల్ మే 22 ప్రభాతవార్త :

ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుక్కాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా తుక్కాపురం గ్రామానికి చెందిన రాసాల మధు(23) తన ఇంట్లోని బెడ్ రూమ్ లో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటనను గుర్తించిన మృతుడి తల్లి రాసాల భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు

## 108లో ప్రసవం,తల్లి బిడ్డ క్షేమం

చింతపల్లి,23మే,ప్రభాతవార్త:



108 అంబులెన్స్ వాహనంలో గర్భిణీ ప్రసవించి,మగబిడ్డకు జన్మనిచ్చిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.చింతపల్లి మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో కోళ్లఫారంలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న రంజు నాయక్‌కు నెలలు నిండడంతో శుక్రవారం అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు.దీంతో గ్రామంలోని గర్భిణీ ఇంటికి వెళ్లిన 108 వాహన సిబ్బంది గర్భిణిని చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా,పురిటినొప్పులు అధికం కావడంతో వాహనాన్ని అక్కడే నిలిపి,సిబ్బంది ఈఎంటి రవినాయక్(208482),పైలెట్ అఖిల్,ఆశ వర్కర్ సునీత సహాయంతో అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేశారు.దీంతో గర్భిణీ రంజునాయక్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.తల్లి,బిడ్డను చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.అక్కడి వైద్యులు పరీక్షించి,తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమయస్ఫూర్తితో గర్భిణీకి సుఖ ప్రసవం చేసిన 108సిబ్బందికి కుటుంబ సభ్యులతోపాటు ఆసుపత్రి వైద్యులు శ్రీదేవి,సిబ్బంది అభినందించారు.

## పెళ్లికి వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి.. మరొక్కరికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త

కొన్ని నిమిషాల్లో పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా అంతలోనే విషాదం చోటు చేసుకున్న సంఘటన చౌటుప్పల్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ మండలం అల్లాపురంకు చెందిన అర్థం మహేందర్‌రెడ్డి వివాహం వలిగొండ రోడ్డులో గల ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. అదే గ్రామానికి చెందిన చెందిన గూడూరు బుచ్చిరెడ్డి(59), పక్కీరు అల్వాల్‌రెడ్డితో కలిసి అల్వాల్‌రెడ్డి మోటార్ సైకిల్‌పై వలిగొండ రోడ్డులో గల ఎస్ఎంరెడ్డి గార్డెన్స్‌లో అల్లాపురం నుంచి వెళ్తున్నారు. వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం దాటిన తర్వాత రోడ్డు నిర్మాణంలో ఉన్న కల్వర్టు వద్ద ముందు వెళ్తున్న మోటార్ సైకిల్‌ను అదే వైపు వెనుకనుంచి వచ్చిన లారీ ట్యాంకర్ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెనుకాల కూర్చున్న బుచ్చిరెడ్డి ఒక్క సారిగా ఎగిరి కింద పడిపోయాడు. అదే సమయంలో కింద పడిపోయిన బుచ్చిరెడ్డిపై నుంచి ఢీ కొట్టిన లారీ ట్యాంకర్ వెళ్లడంతో తీవ్ర గాయాలకు గురై ప్రమాద స్థలంలోని మృతి చెందాడు. మోటార్ సైకిల్ నడుపుతున్న అల్వాల్‌రెడ్డి ఎగిరి రోడ్డు పక్కకు పడిపోవడంతో కుడి చేతికి, వీపుకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## పలు కుటుంబాలకు ప్రసన్నరాజ్ ఆర్థిక సహాయం



కట్టంగూర్, మే 23, ప్రభాతవార్త

మండలంలోని ముత్యాలమ్మగూడెంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను శుక్రవారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ పరామర్శించారు. ముత్యాలమ్మ గూడెంనకు చెందిన పార్టీ నాయకులు కట్టా శంకర్ భార్య శ్రీమతి కట్టా లక్ష్మమ్మ గురువార విద్యుదాఘాతంతో మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన కాడింగ్ లక్ష్మమ్మ అనా రోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పూలుకూరి ఏడుకొండలు, కట్టంగూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, మాజీ సర్పంచులు మల్లెబోయిన శ్రీను, లింగస్వామి, జిల్లా నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, నాయకులు పొల్లెగోని వెంకన్న, కాడింగు అశోక్, ఏనుగుల శంకర్, వెంకట్ రమణ, శ్రీను తదితరులు ఉన్నారు.

## రాఘవాపురం చెరువులో చేపల మృతి

బీబీనగర్, మే 23 ప్రభాతవార్త:



మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలోగల బిబి షాప్ చెరువులో పెద్ద ఎత్తున చేపలు మృతి చెందినట్లు ఆ గ్రామ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మేకల కుమారస్వామి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మూసి కాలువలో వచ్చిన కొత్తనీరు ఆ నీటిలో గుర్తు తెలియని ఒక కెమికల్ కలపడంతో చేపలు మృతి చెందినట్లు తెలిపారు. సుమారు ఇప్పటివరకు పది లక్షల విలువ చేసే చేపలు మృతి చెందాయని ఇదే పరిస్థితి ఇంకా రెండు మూడు రోజుల వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు చిత్రాల బసవయ్య ప్రధాన కార్యదర్శి కొర్ని మహేష్ తదితరులు ఉన్నారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై నుండి కార్ పల్టీ..ఒకరు మృతి..

బీబీనగర్, మే 23 ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి వెళ్తుండగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై నుండి కారు పల్టీ కొట్టిన సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర



గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొహినాబాద్ పెద్దమంగళారం కు చెందిన చేగూరి రామస్వామి తమ కుటుంబ సభ్యులతో కలిసి టీఎస్ 07 ఎఫ్ ఎక్స్ 89 76 ఆల్టో కార్ లో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బీబీనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి చేరుకోగానే ఆల్టో కార్ బ్రిడ్జి పై నుండి పల్టీ పడింది. దీనితో కారులో ప్రయాణిస్తున్న చేగూరి రామస్వామి తో పాటు లక్ష్మీ ్మ, భూమిక, మనీషా పిల్లలు అక్షి త, అక్షయ్ శ్రాయంక్, సహస్రాలకు గాయాలయ్యాయి. వీరిని ముందుగా భువనగిరి ఏరియా ఆసుపత్రి తరలించారు. ఇందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చేగూరి రామస్వామి మృతిచెందగా మరో ఇద్దరి పరిస్థితి విషయంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్వల్ప గాయాలైన ఐదుగురు భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదం యువకుడి దుర్మరణం



మునుగోడు మే 23 ప్రభాత వార్త

మండల కేంద్రానికి చెందిన పందుల గాలయ్య కుమారుడు నరసింహ (25) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. యువకుడి మరణంతో మునుగోడు పట్టణంలో తీవ్ర విషాద ఛాయలు ఏర్పడ్డాయి. నరసింహ మృతి తెలిసిన కుటుంబసభ్యులు, స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయాన్ని మండల అధ్యక్షుడు మందుల సత్యం కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈద శరత్ బాబు, ఎడవెల్లి సురేష్, అయితగోని విజయ్, గజ్జల బాలరాజు, మందుల లక్ష్మయ్య, జనగాం నరసింహ, గుర్రాల సురేష్, సునీల్ గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ లేని లోటు తీర్చలేనిది..



౨ మునుగోడు మే 23 ప్రభాత వార్త

మండల కేంద్రానికి చెందిన పందుల గాలయ్య కుమారుడు నరసింహ (25) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాదకర ఘటన మునుగోడు పట్టణాన్ని శోకసంద్రంగా ముంచింది. మృతుని కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు మృతుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ, "నరసింహ లేని లోటు తీర్చలేనిది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పందుల పాండు, పందుల గిరి, పందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, మే 23, ప్రభాతవార్త



వెలిమినేడు గ్రామానికి చెందిన వడ్డేపల్లి యాదమ్మ ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఆగ్రామంలోని మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి హాజరై యాదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీమల వీరేశం, కాటం సత్తయ్య, అంతటి రాజు, నాయకులు అంతటి శ్రీను, దేశబోయిన మల్లేష్, గోలి శంకరయ్య, ముడుపు యాదిరెడ్డి, గోలి శంకరయ్య, పబ్బు గిరిప్రసాద్, గోలి భిక్షమయ్య, వట్టిపెల్లి మల్లేష్, గోలి నరసింహ, అంశల శ్రవణ్ కుమార్, చెరుకు నాగరాజు, గోలి నరేష్, ఉమ్మెత్తల శివ తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయి సొసైటీలో మూడో రోజు కొనసాగుతున్న విచారణ

*మునగాల మే 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాడువాయి లో సొసైటీ అవకతవకలపై విచారణ కొనసాగుతున్నట్లు విచారణ అధికారి ఇందిరా తెలిపారు. సొసైటీ పరిధిలోని నేలమర్రి, నరసింహుల గూడెం ,కలకోవ, తాడువాయి, రేపాల , గ్రామాల రైతులతో విచారణ చేసినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న ఆధారల ప్రకారం విచారణ కొనసాగుతున్నట్లు చెప్పారు. రైతులు చెల్లించిన డబ్బుల పై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రసీదుల ఆధారంగా రైతులకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు.గత మూడు రోజులుగా జరుగుతున్న విచారణతో పూర్తిస్థాయిలో తుది నిర్ణయం తీసుకొని సొసైటీ పరిధిలో ఎలాంటి అవకతవకలు జరగకుండా గతంలో జరిగిన అవకతగలపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## టియుడబ్ల్యూజె కార్యవర్గం ఎన్నిక

*గట్టుప్పల్,23మే,ప్రభాతవార్త:*





తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(టియుడబ్ల్యూజే -143) గట్టుప్పల్ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం చండూరు పట్టణ కేంద్రంలో టియుడబ్ల్యూజె అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్, కార్యదర్శి గాలెంక గురుపాదం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వర్కల



అశోక్(వెలుగు),ఉపాధ్యక్షులుగా భీమనపల్లి రాజు(ప్రజావాణి),ప్రధాన కార్యదర్శి సిద్దగోని మహేష్(వార్త), కోశాధికారి చెరుపల్లి రమేష్(సూర్య)లను ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా సత్యనారాయణ(నిజం), భరత్‌చంద్ర (నీలగిరి వార్త) ఉన్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షులు వడ్డే రమేష్, ప్రధాన కార్యదర్శి గుణగంటి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

*కొండమల్లేపల్లి,23మే,ప్రభాతవార్త:*



విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని,ఉత్తమమైన విద్యద్వారానే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.కొండమల్లేపల్లి మండలస్థాయిలో నిర్వహిస్తున్న నాలుగవ రోజు ఉపాధ్యాయ శిక్షణ శిభిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సందర్శించారు.ఈ సందర్భంగా ఎంఈవో రమావత్ నాగేశ్వర్‌రావు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఇంగ్లీష్,తెలుగు,గణితం,ఇవిఎస్ అంశాలతో విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు.సబ్జెక్టు అంశాల శిక్షణ శిభిరంలో అందిస్తున్న వివిద అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి రిసోర్స్ పర్సన్స్ వి.రమేష్,శశిధర్, వి.వెంకట్‌రెడ్డి, కె.సతీష్, జి.దేవులయ్య,ఏ.అంజయ్య, వి.రవికుమార్, బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మునగాల తహసిల్దార్ గా బూసి. రామకృష్ణారెడ్డి

*మునగాల మే 23 ప్రభాతవార్త*



మునగాల మండల తాహసిల్దార్ గా బూసి .రామకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన తాహసిల్దార్ ఆంజనేయులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు బదిలీ అయినట్లు తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో డి ఏ ఓ గా పనిచేస్తున్న తాను తాసిల్దార్ గా బదిలీ అయినట్లు చెప్పారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో రైతులు నేరుగా పరిష్కరించుకోవాలన్నారు. మధ్యవర్తుల ద్వారా వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



*మునగాల మే 23 ప్రభాతవార్త*

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మునగాల మండలంలో ఐదు రోజుల వృత్యంతర శిక్షణ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలకు సంబంధించినటువంటి సైబర్ క్రైమ్ విద్యార్థులు దురాలవాట్లకు గురై డ్రగ్స్ కు బానిస అవుతున్నటువంటి విషయాలను కూలంకషముగా వివరించారు. మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల లో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజ మార్పు ఉపాధ్యాయునితోనే సాధ్యమవుతుందన్నారు. దురాలవాట్లకు బానిసలైతే వారిని గుర్తించి పోలీసు వారికి తెలియజేయాల్సిందిగా కోరినారు. మండలంలోని ఉపాధ్యాయులందరి తో కలిపి ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఆరోగ్యము కాపాడలని ,సైబర్ క్రైమ్ ద్వారా ఆర్థికంగా నష్టపోవద్దని ఉపాధ్యాయులకు తెలియజేసినారు. ఎక్కడైనా సైబర్ క్రైమ్ జరిగిన గంట లోపల వెంటనే 1930 కు ఫోన్ చేసి తెలియజేసినట్లయితే వారి సొమ్ము భద్రంగా అప్పజెప్పవచ్చని తెలియజేశారు. పై విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతూ, సమాజంలోని వ్యక్తుల ఆర్థిక నష్టాన్ని నివారించుకోవచ్చు అని స్పష్టంగా తెలియజేశారు.


## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



*కోదాడ, మే 23, ప్రభాతవార్త:*

విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్టీవో సూర్యనారాయణ హెచ్చరించారు శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నకిలీ విత్తన విక్రయాలపై ఏర్పాటుచేసిన రెవెన్యూ, పోలీస్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆర్డివో హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన డీలర్ లు మాత్రమే విత్తనాలు అమ్మాలని, రైతులకు బిల్లు, రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని, నాణ్యమయిన విత్తనాలు మాత్రమే రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. నిర్లక్షం వహించిన యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ శివశంకర్, రూరల్ ఎస్ఐ మల్లయ్య, తహశీల్దార్, మండల వ్యసాయాధికారి పాలెం రజనీ,కోదాడ మండల, పట్టణ విత్తన డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

*నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:*

వానాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మార్కెట్లోకి నకిలీ విత్తనాలు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంతవరకు మండల కేంద్రాలకు జీలుగ విత్తనాలు సరఫరా చేయలేదన్నారు. రైతులు జీలుగు విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారన్నారు. విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేయాలన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతు భరోసా అమలు చేయడంలో నిరక్ష ్యం చేయవద్దన్నారు.

## మహా అన్నదానం



*నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:*

మండలంలోని బృందావనపురంలో శ్రీ దాసాంజనేయ స్వామి సన్నిధానంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది . సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భగవంతుడు కృపకు పాత్రులయ్యారు.అతిథులు బృందావనపురం కార్యదర్శి నారాయణరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ పుట్టా రమేష్ గౌడ్ కోవూరు లింగారెడ్డి కోవూరు వెంకట్ రెడ్డి కొవ్వూరి నర్సిరెడ్డి ఇందుర్తి లింగారెడ్డి ,అనంతల ఆంజనేయులు కాసాని ఉపేందర్ పుట్ట సీతయ్య మండవంతయ్య పుట్ట చంద్రయ్య బెల్లంకొండ హనుమయ్య పుట్ట చిరంజీవి మండవ నరేష్ మండవ నరేష్ పుట్ట మహేష్ పుట్ట ప్రవీణ్ మామిడి శీను ,భక్తులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి



*నడిగూడెం, మే 23, ప్రభాతవార్త:*

ప్రస్తుత వేసవిలో ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) తెలిపారు. శుక్రవారం రామాపురంలో భుసార పరీక్షలుపై నిర్వహుంచిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మట్టి నమూనా తీసే విధానం పై రైతులకు వివరించారు. ఆలాగే భుసార పరీక్షల ఫలితాలను బట్టి నెలలోనే సేంద్రియ కర్బనం పెరగాలంటే పచ్చి రొట్ట పంటలు సాగు చేసుకోవాలని, పశువుల ఎరువు వేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

*రామన్నపేట, మే23 ప్రభాతవార్త*

రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా ఆటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక సుభాష్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి కేకును కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, కోమటిరెడ్డి అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ నాయకులు పున్న రమేష్ జింకల ప్రభాకర్ ,వనం చంద్రశేఖర్, దొమ్మాటి లింగారెడ్డి, ఐటి పాముల పెద్దలు, సైదులు ,యాదవ్ ,గంపల రామచంద్రారెడ్డి ,అయ్యాడపు నర్సిరెడ్డి, గురజాల అంజిరెడ్డి ,ఎండి రెహాన్, ఎండి అక్రమ్ సాగర్ల సైదులు, నాసర్ ,కుమార్ ,కోట సుధాకర్, కేశవదాసు వెంకటేశం, కొత్తపల్లి అబ్రహం కుమార్ ,ఎం డి రిజ్వాన్ ,లంకల ప్రవీణ్, మేడి సాయిలు, గురుకు శివ, పెద్దగోని వెంకటేశం ,అమర్, దాసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కొమ్ము శేఖర్ ,గుజ్జుల ప్రసాద్, మేడిశంకరయ్య, గొలుసుల ప్రసాద్, లవణం సాయి రాజు పాల్గొన్నారు






## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

*బీబీనగర్, మే 23 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సహకారంతో బీబీనగర్ ఎయిమ్స్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి నివాస గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, బింగి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ శివ కుమార్, దేశం విజయ్, జిట్టా జస్వంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

*ఆత్మకూరు(ఎం) మే 23 ప్రభాతవార్త:*

వేసవిలో సమయాన్ని వృథా చేసుకోకుండా శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో రాణించ వచ్చనే సంకల్పంతో ప్రభుత్వం వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆత్మకూరు(ఎం) మండల విద్యాశాఖాధికారి కే మహదేవ్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహదేవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన డ్రాయింగ్, క్యారం బోర్డు, వాలీబాల్ క్రీడలు, నీతికథలు, చదువు ప్రాముఖ్యత మానసిక ఉల్లాసం మీద సంపత్తి పెంచుకోవడానికి సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ నెల



31వ తేదీ వరకు సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కూడా ఇటువంటి వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం పిల్లలకి స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోళి, ఆలీ, అనంతరెడ్డి, సత్యం, కే సునీత, మధుసూదన్ రెడ్డి, సిఆర్ పి సత్యం, ఆశ వర్కర్ రాచమల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే:

*ఆత్మకూరు(ఎం) మే 23 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కారోబార్ కూరెళ్ళ కిష్టయ్య, అండాలు కుమారుడు విద్యాసాగర్, సుష్మ వివాహం, తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య పాల్గొని శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే భిక్షపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గడ్డం దశరథ గౌడ్, జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నాగేష్, టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు ప్రతికంఠం చందన్ రాజు, టిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, గట్టు విశాల్, గట్టు వినయ్, సతీష్ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, కోళ్ల శ్రీనివాస్, తుమ్మల నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కందడి రఘునాథ్ రెడ్డి, సారయ్య, సిహెచ్ శీను, లోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన హరీష్ రావు

*భువనగిరి రూరల్ మే 23 ప్రభాతవార్త:*



భువనగిరి మండలంలోని కూనూరు మాజీ సర్పంచ్ అంకర్ల మురళీకృష్ణ సోదరుడు భరత్ వివాహ వేడుకలకు శుక్రవారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి, క్యామ మల్లేష్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ అధ్యక్షులు ఏవికిరణ్ కుమార్, జడల అమరేందర్, కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, సుబ్బులు బీరు మల్లయ్య, కేశంపట్నం రమేష్, జక్క రాఘవేంద్ర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అబ్బగాని వెంకట్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, జడల యాషిల్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కస్తూరి పాండు, మూల నాగేంద్రబాబు, సిలివేరు మధు, మట్ట ధనజి గౌడ్, నితీష్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందం

*రామన్నపేట, మే23 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు దైవచింతనను అలవర్చుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ సూచించారు. మండలంలోని జనం పల్లి గ్రామంలో శుక్రవారం యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ మల్లన్న స్వామి, భ్రమరాంబిక, కేతాంబ, ఎల్లమ్మ, పెద్దమ్మ ,గంగమ్మ, చౌడేశ్వరి, జీవరాతి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంతో పాటు కల్యాణోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు బండ అంజిరెడ్డి జనం పెల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలమల లింగారెడ్డి నక్క యాదయ్య, వెంకన్న ,సైదులు ,సత్యనారాయణ ,తంగేడి పల్లి బాబు , ఆగు శ్రీశైలం, రేఖ సైదులు ,రమేష్ ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలైట్ ఫిట్నెస్ జిమ్ సేవలను యువత సద్వినియోగం చేసుకోవాలి

*బొమ్మలరామారం మే 23 ప్రభాతవార్త*

:మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో విస్తరిస్తున్న జిమ్ ఫిట్నెస్ సేవలను యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు శుక్రవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఫిట్నెస్ జిమ్ ను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఫిట్నెస్ జిమ్ లు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం యువతకు గొప్ప అవకాశం అని ఇలాంటి ఫిట్నెస్ జిమ్ లు యువత శరీర దారుఢ్యాన్ని మెరుగుపరుస్తాయని వారిలో ఉన్న వ్యాయామ కళా నైపుణ్యాన్ని బయటికి తీస్తాయని ఆయన అన్నారు ఫిట్నెస్ జిమ్ ల ద్వారా యువత పెడదారిన పడకుండా కూడా ఉపయోగపడతాయని యువత ఆరోగ్యం, ఆహ్లాదకరంగా ఉంటుందని ఆయన అన్నారు మంచి ఉద్దేశంతో ఎలైట్ ఫిట్నెస్ జిమ్ ను ఏర్పాటుచేసిన నిర్వాహకులు ఎలబోయిన హరిశంకర్ ఏలబోయిన సాయి లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు అంతకుముందు ఎలైట్ ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించడానికి వచ్చిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఎలైట్ ఫిట్నెస్ జిమ్ కుటుంబ సభ్యులు ఎలబోయిన భిక్షపతి రాములమ్మ ఎలబోయిన జంగయ్య లావణ్య ఎలబోయిన నరేష్ లు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

*ఆత్మకూరు(ఎం) మే 23ప్రభాత వార్త:*

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రాఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, నోముల వెంకటరెడ్డి, ముద్దసాని సిద్దులు గౌడ్, కాటేకోల హనుమంత్ గౌడ్, వంజాల నరసయ్య, కోరే మల్లేష్, రంగ స్వామి, పరకాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన కార్యదర్శులే గ్రామాభివృద్ధికి పునాది

## తమ పనిలో విఫలమవుతున్న అధికారులకు ఇక్కడ చోటు లేదు ..ఎమ్మెల్యే కోమటిరెడ్డి



మునుగోడు మే 23 (ప్రభాత వార్త)

సమర్థవంతమైన కార్యదర్శులే గ్రామాభివృద్ధికి పునాదని అందుకే పంచాయతీ కార్యదర్శులు కీలకంగా వ్యవహరించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అధికారిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపీఓ స్వరూప రాణి, స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రామాల్లో వాతావరణం శుభ్రంగా ఉండాలని మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలు అద్దంలా మెరిపించేందుకు కార్యదర్శులు బాధ్యత గా పనిచేయాలని కోరారు. వారు బాధ్యతతో పనిచేయకపోతే తప్పనిసరిగా వ్యవస్థ నుంచి తప్పుకోవాల్సి ఉంటుందని తమ పనిలో విఫలమవుతున్న అధికారులకు ఇక్కడ చోటు లేదు," అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు పరిశీలించి, సమర్థంగా పనిచేస్తున్న వారిని గుర్తించారు. గ్రామాభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, అధికారులంతా చురుగ్గా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

# టిజెఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నాంపల్లి,23మే,(ప్రభాతవార్త):

ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపించడానికి ప్రధాన పాత్ర పోషించిందని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం అన్నారు.ఈ నెల 31 హైద్రాబాద్‌లోని జలవిహార్‌లో జర్నలిస్టుల జాతర మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.టియుడబ్ల్యూజె 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్‌గౌడ్ నేతృత్వంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం నాంపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టియుడబ్ల్యూజె 143మండలశాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజె నాంపల్లి మండలశాఖ అధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు,గౌరవాధ్యక్షులు కోట అయోధ్య,మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమిశెట్టి ప్రెస్ యాదయ్య,సీనియర్ జర్నలిస్టులు తిరమణి శేఖర్,గాలెంక వినోద్‌కుమార్, జి. రవీందర్,జి. లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసుకుంట్ల



చండూరు,23మే,(ప్రభాతవార్త):

చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు కుమార్తె వివాహ వేడుక సందర్భంగా శుక్రవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి,చండూరు మండల మాజీ ఎంపిపి తోకల వెంకన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం,మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్,గుంటి వెంకటేశం,కోడి వెంకన్న,నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,బిఆర్ఎస్ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు సతీష్,బిఆర్ఎస్ నాయకులు తెలుకుంట్ల జానయ్య,వడ్డేపల్లి గోపాల్‌గౌడ్,పున్న సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కంకణాల



చింతపల్లి,23మే,(ప్రభాతవార్త):

గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల ప్రేమలత రాములు కుమారులు అక్షిత్,మోక్షిత్‌ల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.వారివెంట గొల్లపల్లి మాజీ ఉప సర్పంచ్ నక్కమోని ప్రేమలత పరమేష్,మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ శ్రీను నాయక్,సిమర్ల కృష్ణయాదవ్,ఇస్లావత్ పరమేష్‌నాయక్, నక్కమోని నాగరాజు,నర్సింహ, వెంకట్‌రాములు,మల్లేష్,గొల్లపల్లి గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## స్మశానవాటికలో యదేచ్ఛగా ఇసుక తవ్వకాలు..



చింతపల్లి,23మే,(ప్రభాతవార్త):

చింతపల్లి మండలం అనాజిపురం గ్రామపరిధిలోని సర్వేనెంబర్ 6లోని స్మశానవాటికలో కొందరు జటాచి,టిప్పర్లు పెట్టి అక్రమంగా ఇసుక తొవ్వకాలు చేస్తున్నారని,వాటిని తక్షణమే నిలిపివేయాలని శుక్రవారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శితోపాటు తహసీల్దార్,ఎస్ఐలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనెంబర్ 6 స్మశానవాటి భూమి సమీపంలోని ఇసుక రిచ్ వద్ద ఉండటంతో గత 3రోజులు పెద్ద మొత్తంలో ఇసుక తవ్వి సమీపంలో భారీ ఎత్తున డంపు చేస్తున్నారని తెలిపారు.సర్వే నెంబర్ 6లో ఇసుక తవ్వే ప్రాంతంలో గత80 ఏండ్ల నుండి స్మశానవాటిక ఉందని,తమ పూర్వీకుల సమాధులుకూడా ఇక్కడే ఉన్నాయని,ఇసుక తోడడం ద్వారా తమ పూర్వీకుల సమాధులు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక డంపు చేసే ప్రాంతంలో తమ పూర్వీకుల సమాధులు ఉన్నందున అధికారులు స్పందించి, సంబందిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ సమాధులు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి,తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## బిజెపి నూతన మండల కమిటీ ఏర్పాటు

గట్టుప్పల్,23మే,(ప్రభాతవార్త):

గట్టుప్పల్ మండలంలో భారతీయ జనతాపార్టీని మరింత బలోపేతం చేస్తూ,ప్రజల సమస్యలపై కృషి చేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం లక్ష్యంగా పని చేస్తామని మండల అధ్యక్షులు రావుల యల్లప్ప పేర్కొన్నారు.శుక్రవారం బిజెపి మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు.పార్టీని పటిష్టస్థితికి తీసుకెళ్లేందుకు కొత్త కమిటీ యత్నించనుందని,ప్రజల మద్దతుతో విజయం సాధిస్తామనే నమ్మకం ఉందన్నారు.కమిటీలో నూతనంగా మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప,ఉపాధ్యక్షులు బొట్ట పద్మ,జంపాల సుధాకర్,ఎల మారయ్య,కర్నాటి సుజాత,ప్రధాన కార్యదర్శులుగా నాగులగాని శ్రీనివాసులు, ఇడెం రాజు,కార్యదర్శులుగా మాదగాని భిక్షం,మొద్దు రమేష్,భారత నాగరాజు,మోదుగు సత్తమ్మ,కోశాధికారి మండలి శేఖర్‌లు ఎన్నికయ్యారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మునుగోడు మే 23 (ప్రభాత వార్త)

మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల నరసింహ తన కుమారుడు శివఅనిరుద్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయగా, ప్రభుత్వం నుండి రూ. 26,000 చెక్కు మంజూరు అయింది.ఈ చెక్కును శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, నాయకులు అనంత లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



మునుగోడు మే 23 (ప్రభాత వార్త)

మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే మేఘ రెడ్డి తండ్రి వెదిరే మధుసూదన్ రెడ్డి ఇటీవల అకాలమృతిచెందారు. వారి మృతికి సంతాపంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కొంపల్లి గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, వారికి ధైర్యం చెబుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ శ్రీ కుంభం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, నాయకులు మిర్యాల వెంకన్న, చెరుకు వెంకన్న, పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి అన్వర్, బోయపార్తి ప్రసాద్, దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షిత్‌రెడ్డికి ఘన సన్మానం

చండూరు,23మే,(ప్రభాతవార్త):



భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన,మొదటిసారిగా శుక్రవారం చండూరు పట్టణం లోగల బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ నివాసానికి వచ్చిన డా.నాగం వర్షిత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి పక్కీరు మోహన్‌రెడ్డి,బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,బిజెవైఎం జిల్లా కార్యదర్శి గండ్లపల్లి శాంతిస్వరూప్,బిజెపి పట్టణ కోశాధికారి సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో జోరుగా సాగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలు !!

-ప్రధాన సూత్రధారి కాంపౌండర్ - గతంలో పీడీ యాక్ట్ కేసు నమోదు అయినా మారని బుద్ధి..
- లింగ నిర్ధారణ పరీక్షకు రూ.15 వేల నుండి 20 వేలు వసూలు -దళారులుగా ల్యాబ్ టెక్నీషియన్లు ఆర్ఎంపీలు
-వీరికి అడ్డాగా పేరు మోసిన ప్రవేట్ హాస్పిటల్లో దందా

ప్రభాతవార్త నకిరేకల్ మే 23

అప్పటికే ఆమెకి ఇద్దరూ ఆడపిల్లలు ఉండడం మూడో సంతానం ఆడపిల్ల పుడుతుందని తెలుసుకొని అబార్షన్‌కు ప్రయత్నించడం ఆమె ప్రాణాలను బలిగొన్నది, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ ఘటన వెలుగు చూసింది, మృతురాలి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మోతే మండలం రాఘవపురానికి చెందిన భయ్యా నగేష్,అనూష 25 సంవత్సరాలు ఇద్దరు కుమార్తెలు జన్మించారు, కూతుళ్ళకి రెండు మూడు సంవత్సరాలు తేడా ఉన్నాయి, అనూష మరోసారి గర్భం దాల్చింది, పుట్టబోయేది ఆడబిడ్డ,మొగబిడ్డ తెలుసుకునేందుకు సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ని సంప్రదించారు, ఆ ఆర్ఎంపి అనూషను నకిరేకల్ చెందిన ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లి స్కానింగ్ చేయించగా పుట్టబోయేది ఆడపిల్ల అని తేలింది, త్రీవ నిరాశకు లోనైన అనూష, కుటుంబ సభ్యులు పోషణ భారం అవుతుందని భావించి, ఆమెకు అబార్షన్ చేయించాలని నిర్ణయించుకున్నారు, రెండు రోజులకు అదే ఆర్ఎంపీని సంప్రదించారు, అబార్షన్ చేయడానికి 35 వేల రూపాయలు ఖర్చవుతుందని ఆర్ఎంపి జానయ్య చెప్పినాడు, అనుష భర్త నగేష్ అంగీకరించాడు, అనూషను సూర్యాపేటలోని రామలింగేశ్వర థియేటర్ సమీపంలోని ఓ ఆసుపత్రికి తీసుకువచ్చారు, అక్కడ అనూషకు వైద్యం చేయడానికి ప్రయత్నించగా వైద్యం వికటించి త్రీవ రక్తస్రావం అయింది, అనూష పరిస్థితి విషమించడంతో ఆసుపత్రి యాజమాన్యం మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో ఖమ్మంలో ఓ ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతూ అనూష ఈనెల 18న మృతి చెందింది, అదే రోజు రాఘవపురంలో ఆమెకు అంతక్రియలు జరిపించారు, స్థానికుల ద్వారా విషయం వెలుగు చూసింది ఈ ఘటనతో అబార్షన్ చేయించిన ఆసుపత్రి యాజమాన్యం ఆసుపత్రిని మూసి పరారైనట్లు సమాచారం, తన భార్య మృతికి కారణమైన వారిపై చర్య తీసుకోవాలని అనూష భర్త నగేష్ డిమాండ్ చేశాడు, అనుమతులు లేని ఆసుపత్రిలో అనూషకు అబార్షన్ చేశారు, సూర్యాపేటలో ఆ ఆసుపత్రికి అనుమతులు లేవు, ఆ ఆసుపత్రిలో నిబంధనలకు విరుద్ధంగా అనూషకు అబార్షన్ చేశారు, గతంలో నిబంధనలకు ఉల్లంఘించిన ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది, అనుషామృతికి కారణమైన ఆర్ఎంపీ డాక్టర్లు ల్యాబ్ టెక్నీషియన్లు, డాక్టర్ల సిబ్బంది పైన తగు చర్యలు తీసుకోవాలని నగేష్ అన్నాడు.



## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



చిట్యాల, మే 23, ప్రభాతవార్త

చిట్యాల పట్టణంలోని స్థానిక శ్రీ కనకదుర్గమ్మ గుడి సెంటర్ లో రోడ్డు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కేక్ కట్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, చేపూరి యాదయ్య, కాటం వెంకటేశ్వర్లు, వనం వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ, పాల శివ, ఇబ్రహీం, బొబ్బిలి రాంరెడ్డి, జిట్టా స్వామి, గంగాపురం గణేష్, జిట్టా చంద్రకాంత్, దేశపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బలరామ్ పరామర్శ

కట్టంగూర్, మే 23, ప్రభాతవార్త



మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మాణిక్యాలమ్మగూడెం నకు చెందిన ముత్యాలమ్మ గూడెంకి చెందిన లింగయ్య అకాల మరణం చెందగా వారి ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచులు యం.నర్సింహా, యాదయ్య, లింగస్వామి, మాజీ యంపిటిసి కృష్ణ గారు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగస్వామి, వనం రాజు ఉన్నారు.

## కేతేపల్లిలో వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



ప్రభాతవార్త కేతేపల్లి మే 23

కేతేపల్లి మండలంలో రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం కేతపల్లి మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగింది, అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ అన్నా అంటే మా వెంట ఉండి నిలిచే నాయకుడు,మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాడు,ఏ ఆపద వచ్చిన నేనుంటానని ముందుకు వస్తాడు, మాకు ధైర్యాన్ని ఇచ్చే నాయకుడు, మా అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రియతమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమం లో మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నకిరేకంటి మంగమ్మ,మాజీ జడ్పీటీసీ జటంగి వెంకట నర్సయ్య, సీనియర్ నాయకులు కోట పుల్లయ్య, మాజీ ఎంపీపీ శేఖర్, మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్, బీరం జాన్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ జిల్లా నాయకులు అల్లి అంజన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మున్నా అశోక్,మార్కెట్ డైరెక్టర్ లు బయ్య ముత్తయ్య,పర్వయ్య,ఉయ్యాల లింగయ్య, బుద్దె గణేష్, వీరచారి, వెంకట్, బండమిది రవి, ఆంధ్రయ్య, సతీష్, జానీ, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు.



ప్రభాతవార్త నకిరేకల్ మే 23

ఈరోజు రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేయించి, అన్నదాత కార్యక్రమం, పండ్ల పంపిణీ కార్యక్రమం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, ఈ కార్యక్రమంలో కందాల నారాయణరెడ్డి, రామ్మోహన్,రవీందర్ రెడ్డి, యూసఫ్, నక్షత్, నర్సింగ్ మహేష్, చనగాని రాజశేఖర్ గౌడ్, దైద సురేష్, అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మంత్రి వెంకట్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



చిట్యాల రూరల్, మే 23, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిట్యాల మండలానికి చెందిన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, గుండ్రాంపల్లి పీఏసీఎస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, గుండ్రాంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బండ గిరిజ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహ శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి వేర్వేరుగా



హైదరాబాద్ లో మంత్రుల క్వార్టర్స్ లోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని, పేద ప్రజల అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ప్రజానేత కోమటిరెడ్డి అని ప్రశంసించారు. ఆయన ప్రజల మనస్సుల్లో నిలిచిపోయే నేత అని కొనియాడారు. మంత్రి కోమటిరెడ్డి నిండు నూరేళ్ల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాష్ట్రప్రజలకు మరిన్ని సేవలు అందించాలని




## అందుబాటులో రైతులకు జీలుగా విత్తనాలు

ప్రభాతవార్త కేతేపల్లి మే 23

కేతేపల్లి మండల పరిధిలోని రైతు మిత్రులకు తెలియచేయునది వానాకాలం 2025 సంబంధించి రాయితీపై సరఫరా చేయుటకు జీలుగ విత్తనాలు కేతేపల్లి ప్రాథమిక సహకార కేంద్రం నందు అందుబాటులో వున్నవి. కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోగలరు.అవసరం ఉన్న రైతులు తమయొక్క పట్టాదార్ పుస్తకం,ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించగలరు, ప్రభుత్వ రాయితీ మినహాయించిన తర్వాత జీలుగ 30కిలోల బస్తా ధర. రూ. 2137.50/ పచ్చిరొట్ట పంటలను పూత దశలో నేలలో కలియ దున్నటం వలన భూమికి నత్రజని స్థిరీకరణ

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



కట్టంగూర్, మే 23, ప్రభాతవార్త

మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల నాయకులు పొన్న అంజయ్య కుమార్తె వివాహానికి మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కట్టంగూరుకు చెందిన ఏర్పుల నర్సింహా సోదరుడి వివాహానికి హాజరై నూతన దంపతులను చిరుమర్తి ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెంట కట్టంగూర్ మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహా, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, ఇప్పలపల్లి శీను పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి

*మే 23 ప్రభాత వార్త తిప్పర్తి*

రోడ్డు, భవనాల శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా, తిప్పర్తి లోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. 500 పైచిలుకు మార్కులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల కెరీరులో ఉపయోగపడే విధానం ఆక్స్ఫర్డ్ డిక్షనరీ లు బహుకరించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో కోనా రెడ్డి గారు మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, విద్యార్థులను ఆ విధంగా సన్నద్ధపరిచిన ఉపాధ్యాయులను అభినందించారు. మండలానికి మంజూరు చేయబడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను తగిన విధంగా ప్రోత్సహించి, వినియోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పాశం నరేష్ రెడ్డి మాట్లాడుతూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నాము. విద్యార్థులు తిప్పర్తి పాఠశాలకు గర్వకారణం అయినందుకు, ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా గర్విస్తున్నాను. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తితో సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో



విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాము. బడి గుడి కంటే విలువైనది. మానవ సేవ, సామాజిక సేవ అంటే మాధవ సేవ అని భావించే వెంకటరెడ్డి అడుగుజాడలలో నడవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఉన్నత పాఠశాల మాజీ విద్యార్థుల కమిటీ ఏర్పాటుచేసి పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తాము. ప్రస్తుత సంవత్సరం సాధించిన ఫలితాలు, ప్రస్తుత, రాబోయే విద్యార్థులకు స్ఫూర్తిని ఇవ్వాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి జిల్లా డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింతకుంట్ల రవీందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, కిన్నెర అంజయ్య, మాజీ సర్పంచ్ జాకటి మోష, మామిడాల మాజీ సర్పంచ్ అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాదూరి శ్రీనివాసరెడ్డి, బద్దం సైదులు, గుండు శ్రీనివాస్ గౌడ్, దొంతినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం పట్ల జిల్లా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

## వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా , కూరగాయలు, పండ్ల తోటలు, , వాణిజ్య పంటలు సాగు చేయడం,ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త .మే 23*



శుక్రవారం ఉదయాదిత్య భవన్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో రానున్న వానకాలం వ్యవసాయ సాగు సంసిద్ధత పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పండించే వరి ,పత్తి వంటి పంటల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యేకించి వరిలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు, అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటలవైపు వారిని మళ్లించాలని తెలిపారు. వీటితోపాటు, ప్రకృతి వ్యవసాయం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించేలా రైతులకు అవగాహన కల్పించాలని, రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు, మరింతమంది అభ్యుదయ రైతుల ను తయారు చేయడం పై దృష్టి సాధించాలని కోరారు .ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు .ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరఫున సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు ,ఉద్యాన పంటలు, కూరగాయల పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే అంశాలపై వచ్చేవారం అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ శాసనసభ్యులు, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. వివిధ రకాల పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంలో అద్భుతాలు సాధిస్తున్న అభ్యుదయ రైతులు మరి కొంతమంది అభ్యుదయ రైతులను తయారు చేయాలని, రైతులలో వ్యాపార దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందని, రైతులు పండించిన పంటలకు పటిష్ట మార్కెట్ వ్యవస్థ ఉండాలని, మధ్యదళారీ వ్యవస్థ తగ్గాలని అన్నారు. వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగి పెట్టుబడి తగ్గేలా చూడాలన్నారు. ప్రతి పంటకు పట్టిష్టమైన మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేయటమే కాకుండా, సూక్ష్మ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటలకు విలువ ఆధారిత సౌకర్యం కలుగుతుందన్నారు. జిల్లాలో గడచిన 10 సంవత్సరాలలో నీటిపారుదల సౌకర్యాలు పెరిగినందున రైతులు వరి వైపు కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు.

# జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి కోమటిరెడ్డి

## పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి

*నల్గొండ. ప్రభాతవార్త .మే 23*

పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అభివృద్ధి ప్రదాత అని అన్నారు. ముఖ్యంగా నల్గొండ నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మంత్రిగా ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశాడని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నాడని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# మేళ్లచెరువు తహసిల్దార్‌గా నూకల రాజేందర్‌రెడ్డి

*మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (డీఏవో)గా పనిచేస్తూ బదిలీపై మేళ్లచెరువు తహసిల్దార్‌గా వచ్చిన నూకల రాజేందర్‌రెడ్డి తహసిల్దార్‌గా బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న తహసిల్దార్ పోలేని జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల తహసిల్దార్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా మేళ్లచెరువు మండల తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరికీ రెవిన్యూశాఖ నుంచి సంతృప్తికరమైన సేవలు అందిస్తామని, భూభారతి చట్టం ద్వారా భూమి కలిగియున్న ప్రతి ఒక్క రికి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ లూనావత్ శ్రీధర్‌నాయక్, సీనియర్ అసిస్టెంట్ రామిడి జానకిరాంరెడ్డి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు మోషను ాబాబా, హసావత్ సుశీల, ఇ ందిర, య ూసుఫ్, చినన ర్సింహారావు ,శేఖర్‌బా బు, నర్సింహా రావు, సునీ ల్, కాశయ య్, వెంకటేశ్వర్లు, వెంకటరామాపురం జాన్, మార్కు జాని, కంప్యూటర్ ఆపరేటర్లు తోకల వెంకటేశ్వర్లు, భూ భారతి ఆపరేటర్ శ్రీలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నైపుణ్యలతో కూడిన విద్యను అందించాలి

*పెద్దవూర మే 23 ప్రభాతవార్త*

విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించాలని ఎంఈఓ తరి రాము అన్నారు. శుక్రవారం నాల్గవ రోజు ఉపాధ్యాయుల వృత్యంత శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రతినిత్యం ఉపాధ్యాయులు ఇంగ్లీష్ లో మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణలో శిక్షణలో నేర్చుకున్న విషయాలను విధిగా పాటించాలన్నారు. అనంతరం సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ రవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఇరుమాది పాపిరెడ్డి, మండల నోడల్ అదికారి శేషు, ఎమ్మార్పీలు దేవేందర్ ,దుర్గాప్రసాద్, నరేందర్, జాహెదబెగం, నర్సింహా, .ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

# పెద్దవూర జామే మసీదు నూతన కమిటీ ఎన్నిక

*పెద్దవూర మే 23 ప్రభాతవార్త*



ఎద్దవూర గ్రామంలో జామే మసీదులో శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కమిటీ ప్రెసిడెంట్ గా మూతవల్లి సధర్ ఎంఏ. మోబీన్, వైస్ ప్రెసిడెంట్ గా ఎండి. ఇబ్రహీం, ట్రెజరీ అకౌంటెంట్ గా ఎండి. హైమద్ అలీ, సెక్రటరీ గా షేక్ అక్బర్ ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు గా, ఎండి. రహీం, ఎండి. జానీ, ఎండి. షరీఫ్, షేక్ యూసఫ్, ఎండి. షబ్బీర్, ఇబ్రహీం మదీనా,, ఎండి. రహీం, సత్తార్ లను నియమించారు.

# బంగారు గొలుసు చోరీ చేసిన దొంగల అరెస్టు

*చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో ఈ నెల 21న ఇంటి ముందు నడుచుకుంటూ వెల్తున్న మహిళా మెడలో నుంచి బంగారు పుస్తెల తాడును అపహరించుకెళ్లిన గొంగల ముఠాను చౌటుప్పల్ పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. చోరీకి పాల్పడిన వారిలో ఎ-1గా సూర్యాపేట జిల్లా కోదాడలోని నివాసనగర్‌కు చెందిన ఎటికల ఫణిచందు(18), ఎ-2గా రెడపంగ అబిషేక్(17), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాదవ్ నగర్ సారియాం థియేటర్ పక్కన నివాసం ఉంటున్న గుడాల తిరుమల(19)లు ముఠాగా ఏర్పడి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి ఐదు గ్రాముల బంగారంను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

# మురుగు కాలువగా మారిన సాగు కాల్వ

## -నిధులు మంజూరైనా చేపట్టని ఆధునికీకరణ పనులు -వ్యర్థాలతో నిండిన ఆర్ 3 కాల్వ

*నేరేడుచర్ల మే 3 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్ పహాడ్ మేజర్ అనుబంధ ఆర్ 3 కాలువ చెత్త చెదారం వ్యర్థపదార్థాలతో నిండి సాగునీరు అందించే కాల్వ మురుగు కాలువగా తయారైంది,నేరేడు చర్ల పట్టణ నడిబొడ్డు నుంచి ప్రవహించే ఆర్3 కాల్వ చెత్తాచెదారం, పూడికతో నిండి అధ్వాన స్థితికి చేరి డ్రైనేజీగా తయారైంది. మిర్యాలగూడకోదాడ రహదారికి అనుకొని పట్టణంలోని చివరి భాగం వరకు ప్రవహించే ఈ కాల్వ కట్టపై అనేక మంది అక్రమనిర్మాణాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. గృహస్తులు చిరు వ్యాపారులు చెత్తాచెదారంతో పాటు మలమూత్రాలు కాల్వలోకి వచ్చేలా ఇండ్ల నుంచి పైపులు కాల్వలోకి ఏర్పాటు చేయడంతో కాల్వ ఆనవాళ్లు కోల్పోతుంది. కాల్వల ఆధునికీకరణలో భాగంగా ఈ కాల్వకు నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా పనులు చేపట్టడం లేదు, ఆధునికీకరణ పనులు చేపడితే కాలువ పరిస్థితి మారి సక్రమంగా సాగు నీరు అందుతుందని భావించిన రైతుల ఆశ ఆడి ఆశలు అయిపోయింది,ఆర్3 సాగర్ కాల్వలో నీరు సరఫరా కాని సమయంలో స్థానిక నివాసాల నుంచి వచ్చే మలమూత్రాలు, డ్రైనేజీ నీరు కాల్వలో నిల్వ ఉండి పందులు, దోమలు స్వైర విహారం చేసి దుర్గంధంతో నిండి ఉంటుండడంతో పరిసర ప్రాంత ప్రజలు కాల్వ వెంట నడవలేని పరి స్థితి నెలకొంటుంది. నివాస గృహాల నుంచే కాకుండా చికెన్, మటన్, కూరగాయల



వ్యాపారులు వ్యర్థాలు మొత్తం ఈ కాల్వలోనే వేస్తున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్ లోని వ్యర్థాలను సైతం విడిచిపెడుతున్నారు. సాగు నీటి కాల్వను కాస్త డ్రైనేజీగా వినియోగిస్తున్నారు. కాల్వలో నిత్యం పందులు స్వైర విహారం చేస్తుండడంతో ఆ మురుగు నుంచి వచ్చే దుర్వాసనతో ఇంట్లో ఉండే పరిస్థితి లేదని పలువురు స్థాని కులు వాపోతున్నారు. ప్రతి సంవత్సరం కాల్వలో పూడిక తీస్తున్నప్పటికీ వ్యర్థాలను తిరిగి కాల్వలో వేస్తుండడంతో నీరు ప్రవహించే సమయంలో తరచూ కాల్వ సామర్థం కంటే అధికంగా నీరు ప్రవహించి వీధులన్నీ జలమయమైన సంఘట నలు కూడా అనేకం ఉన్నాయి,ఆర్3 కాల్వ జాన్ పహాడ్ మేజర్ నుంచి సుమారు 6.600 కిలోమీటర్లు ప్రవహిస్తూ మండలంలోని ఎనిమిది గ్రామాల్లో సుమారు 4 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తుంది. రామగిరి, చిల్లేపల్లి, దిర్శించర్ల, ముత్యాలమ్మ కుంట, జగన్నాథతండా, మూసోద్దుతండా, కోటయ్యగూడెం, చిల్లేపల్లి తండా తదితర గ్రామాలకు సాగునీరు అందించాలనే



లక్ష యంతో ఏర్పాటు చేసిన కాల్వలో ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. సాగు నీరు సరి పడా సరఫరా కాకపోవడంతో రైతులు ఉద్యమాలు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయికాల్వల ఆధునికీకరణలో భాగంగా జాన్ పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్3 నుంచి పాల కవీడు ఎల్14 వరకు సాగర్ కాల్వ మరమ్మ తుల కోసం రూ.40 కోట్ల నిధులు మంజూరై సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్న. కొన్ని చోట్ల పనులు ప్రారంభించినప్పటికీ ఆర్3 కాల్వ పనులు మాత్రం ఇంత వరకు ప్రారంభం కాలేదు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు ఎన్ ఎస్ పి అధికారులు తూతూ మంత్రంగా పూడికతీత పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు, ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని కాల్వ వెంట అక్రమ నిర్మాణాల తో కాలువలోకి నిర్మించిన డ్రైనేజీలను, మరుగుదొడ్ల నిర్మాణాలను తొలగించి కాలువ ఆధునికీకరణ పనులు చేపట్టి సక్రమంగా రైతులకు నీరందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# కేటీఆర్ కు బీర్ల ఐలయ్య క్షమాపణ చెప్పాలి

- ఆలేరులో కక్షా రాజకీయాలకు తెరలేపుతున్న కాంగ్రెస్. -అధికారులు బాధపడుతూ, భయంతో ఉద్యోగాలు చేస్తున్నారు.
- మాజీ మంత్రి మోత్కుపల్లి దగ్గర శిక్షణ పొంది రాజకీయాలు చేయాలి. -టిఆర్ఎస్ కార్యకర్తల ఓపిక పరీక్షించొద్దని హెచ్చరిక...

*. రాజాపేట, మే 23 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పై ఆలేరు ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని, ఆలేరులో కక్ష రాజకీయాలకు తెర లేపవద్దని, స్థానిక సమస్యలు పట్టించుకుని రాజపేట మండలానికి సాగునీరు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని బిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ కోరారు. శుక్రవారం రాజపేట లోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిల్లర రాజకీయాలు చేయలేదన్నారు. యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ ఆలేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త రవీందర్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు సబబు కాదన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఓపికను పరీక్షి ంచొద్దని క్రమశిక్షణ గల పార్టీలో కొనసాగుతున్నందువల్లే ఓపికగా ఉన్నట్లు చెప్పారు. మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు మంచిది కాదని పదవులు శాశ్వతం కాదన్నారు. మాజీ ఎంపీటీసీ కొమ్ము పాండు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి ప్రజలకు సేవ చేయాలని తనకిచ్చిన మెజారిటీని గౌరవించుకోవాలని కోరారు. మోత్కుపల్లి వద్ద శిక్షణ పొంది రాజకీయాలు చేయాలి : రాజకీయంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మాట్లాడే విధానం రాకపోతే మాజీ మంత్రి,



ఆరుమార్లు ఆలేరులో ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు వద్ద శిక్షణ పొందాలని, ఆలేరులో రాజకీయరోత పుట్టిస్తున్న వ్యాఖ్యలు మంచిది కాదని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ అన్నారు. రాజపేట మండలంలో పలు విభాగాలలోని అధికారులు 15 నెలల్లో అనేక మంది బదిలీ అయ్యారని, ఉన్నవారు భయంతో పనిచేస్తున్నారని అందుకు కారణం అధికార పార్టీ వారే చెప్పాలన్నారు. గతంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతపై కూడా వ్యాఖ్యలు చేయడం ప్రజలు గమనించారన్నారు. ఆలేరు ఎమ్మెల్యే పదవి ఎవరికి శాశ్వతం కాదన్నారు. చల్లూరు రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్లు భూమిపై స్పందించాలని కోరారు. సుమారు 400 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి నొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరారు . స్థాయి లేదంటూ వారి వద్దకే వెళ్లి దండాలు పెట్టడం కాంగ్రెస్ ప్రతినిధులకే చెల్లిందని ఆరోపించారు. నల్లగొండలోని ప్రెస్ మీట్ ను అడ్డం పెట్టుకొని ఆలేరులో రాజకీయంగా అల్లర్లు జరిగే పరిస్థితులను తేవద్దని ఆయన కోరారు. కరే వెంకటయ్య, గడ్డమీద రవీందర్ గౌడ్ లపై కాంగ్రెస్ పార్టీ వారు చేసిన వ్యాఖ్యలపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి గౌడ్, రాజపేట పిఎసిఎస్ చైర్మన్ . చింతలపూరి భాస్కర్ రెడ్డి, రాజపేట మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందెల భాస్కర్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, యువజన విభాగమ అధ్యక్షులు పల్లె సంతోష్, బూర్గు నర్సి రెడ్డి. స్.కె కరీం, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, రాజపేట పట్టణ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, కొమ్ము పాండు, బిళ్ళకుదురు రాజు, ఎర్ర గోకుల చంద్రయ్య, బాలకృష్ణ, గోపగాని యాదగిరి గౌడ్, బూర్గు ధర్మారెడ్డి, గొల్లెన రవి, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఝాన్సీ

*కట్టంగూర్, మే 23, ప్రభాతవార్త*



కట్టంగూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన కట్టంగూర్ మాజీ ఎంపీటీసీ అయితగోని ఝాన్సీ నర్సింహా గౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన సమావేశంలో సమాఖ్య నూతన కమిటీని ఎన్నుకోగా శుక్రవారం నూతన కమిటీ పదవీ బాధ్యతలు చేపట్టారు. మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా కట్టంగూర్ గ్రామానికి చెందిన ఐతగోని ఝాన్సీ ఎన్నిక కాగా, కార్యదర్శిగా ఐటిపాముల గ్రామానికి చెందిన తండు రేణుక, చెరువు అన్నారం గ్రామానికి చెందిన గద్దపాటి రేణుక కోశాధికారిగా ఎన్నికైనారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగు శంకర్, జిల్లా వెంకన్న,అకౌంటెంట్ చిత్తలూరి ఇందిరా పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



*కట్టంగూర్, మే 23, ప్రభాతవా ర్త*

కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నర్సింహా, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, కట్టంగూర్ మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలు గౌడ్, సుంకరబోయిన ఎల్లయ్య, ఉట్కూరి శ్రీను, కాపుగంటి గోపి, ఏనుగు సైదులు, బజ్జూరి శ్రీను, ఊట్కూరి రాజశేఖర్, శేఖర్, మునుగోటి వెంకన్న, చితలూరి లక్షి మ్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

*చిట్యాల రూరల్, మే 23, ప్రభాతవార్త*



:చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని 11వ వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు గత కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఈవిషయాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి వివరించారు. ఈమేరకు ఎమ్మెల్యే స్పందించి వార్డులో అవసరమైన విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించగా వాటిని శుక్రవారం ఏర్పాటు చేశారు. నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు ద్వారా ఆ ప్రాంతానికి మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించినట్లయింది. దీంతో ఆప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అపరేషన్ కగార్‌ను వెంటనే అపివేయాలి

## -మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, మే 23 (ప్రభాతవార్త)

ఛత్తీష్‌ఘడ్‌లో జరుగుతున్న అపరేషన్ కగార్‌ను వెంటనే ప్రభుత్వం అపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతోమాట్లాడుతూ అపరేషన్ కగార్ పేరుతో నరమేధం సాగిస్తుందని, ఎంతో మంది మావోయిస్టులు చనిపోయారన్నారు. కగార్ అపరేషన్‌ను వెంటనే అపి అక్కడ ఉన్న మిలిటరీ పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అదివాసుల ప్రజల కోసం పోరాటాలు చేస్తున్న వారిని ప్రభుత్వం దుర్మార్గం చంపడం సరైంది కాదన్నారు. ప్రజలకోసం పోరాడుతున్నారే తప్ప వ్యక్తి గత హింస చేయడం



లేదన్నారు. అపరేషన్ కగార్‌పై సుప్రీంకోర్టు జడ్జితో విచారణజరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బికార్ మల్లేష్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రవినాయక్, వినోద్,

# సుబ్బారావు రాజీనామా

మిర్యాలగూ మే 23 (ప్రభాతవార్త)

మానవ హక్కుల వేదిక (హెచ్.ఆర్.ఎఫ్.) రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పి. సుబ్బారావు హెచ్.ఆర్.ఎఫ్. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆయన నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత రెండున్నర దశాబ్దాలుగా హక్కుల సంఘాల్లో పనిచేశానని. మొదట్లో పదేళ్ల పౌర హక్కుల సంఘంలో పని చేశానని, ఆ తర్వాత గత 15 ఏళ్లుగా హెచ్.ఆర్.ఎఫ్. లో వివిధ హోదాల్లో పని చేసుకుంటూ వచ్చానని వివరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వంతో మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమంటూ ముందుకొచ్చినప్పటికీ బిజెపి మోదీ, అమిత్ షా ప్రభుత్వం ఆపరేషన్ కగార్ (అంతిమ యుద్ధం) పేరుతో మారణహోమం కొనసాగిస్తున్నారు. ఈనేపథ్యంలో మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అన్ని రాజకీయ పార్టీలు సీపీఎం, సీపీఐ పార్టీలతో సహా ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వం

పై ఒత్తిడి తీసుకువస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో హెచ్.ఆర్.ఎఫ్. సైలెంట్ గా ఉండటాన్ని నేను గమనించి, రాష్ట్ర కమిటీతో సంప్రదించిన తదుపరి ఈరోజు హెచ్.ఆర్.ఎఫ్. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈనాటి నుంచి హెచ్.ఆర్.ఎఫ్.తో నాకు ఎలాంటి సంబంధం లేదని



తెలిపారు. హెచ్.ఆర్.ఎఫ్.తో తనకు సంబంధం తెగిపో యినప్పటికీ మిగతా ప్రజా సంఘాలతో కలిసి ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తాను గొంతు కలపడంతో పాటు కలిసి పని చేస్తానన్నారు. 91 సంవత్సరాల వయస్సు లో ఉన్న తాను ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా పోరాడుతానని వివరించారు.

## తిప్పర్తిలో ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

మే 23 (ప్రభాత వార్త)

తిప్పర్తి తిప్పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్లు భవనాల సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట రవీందర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరు శ్రీనివాస్ రెడ్డి లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా అని అభివృద్ధి పథంలో నడిచిన ఏకైక నాయకుడు కోమటిరెడ్డి కే దక్కుతుందని అన్నారు నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కోమటిరెడ్డి గారి అన్నారు. నిరంతరం శ్రమ ప్రజల పట్ల ప్రేమ అభివృద్ధి పై చూపిన దృష్టి ఈ ప్రాంతానికి కొత్త యుగంలోకి తీసుకెళ్లిందని అన్నారు తిప్పర్తి మండల అభివృద్ధికి 30 ఏళ్ల ముందు చూపుతో అభివృద్ధి నడుస్తుందని అన్నారు. ఏ ఆపద వచ్చినా పార్టీలకు అతీతంగా ఆదుకునే నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో.



నాగులవంచ విజయలక్ష్మి ౣ లింగారావు .తిప్పర్తి ఎంపిటిసి పల్లె ఎల్లయ్య. బొల్లెద్దు అంబేద్కర్. సర్పంచ్ పిచ్చిరెడ్డి. బత్తిని మట్టయ్య గౌడ్. ఎస్ కే అలీ. వెల్లల సతీష్. రెడ్డి. మర్రి యాదగిరి. గుండా సత్యనారాయణ . పుల్లభట్ల ప్రవీణ్ కుమార్. దొంతినేని నాగేశ్వరరావు . జాగటి మోష . నల్ల రాజ్ శ్రీనివాస్ .కిన్నెరా అంజయ్య .ఏపూరి ఆనంద్. రాగి మురళి. మాతంగి శోభన్. మోయిజ్. వనపర్తి శ్రీరాములు. నూకల విజయ్. గుండబైన సైదులు. గోలి జగన్. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. లొడంగి వెంకన్న. లచ్చన్న ఇంటి పేరు ఏం పేరు. ఆదిమూలం సురేష్ . వంగూరి కిరణ్. గోపీనాథ్. చెరువుపల్లి రాము లక్ష్మణ్ రాగిబాలు. మహమ్మద్ గౌస్ పాషా. వంగూరి బన్నీ. విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు

# నూతన కమిటీలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

హాలియా (ప్రభాతవార్త, మే 23:

నూతనంగా ఎన్నుకున్న కమిటీలు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టిడిపి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి మువ్వా అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంస్థ గత నిర్మాణంలో భాగంగా నియోజకవర్గంలోని మండలాలు, మున్సిపాలిటీల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిశీలకులు వస్కుల క్రిష్ణయ్య, ఉద్దూరి నర్సింహారెడ్డి, కొట్టె శ్రీను, మంద తిరుపతయ్య, ఎస్.కె జమీల్, సబ్బు బలరాం రెడ్డి, పసుపులేటి వెంకటేశ్వర్లు, దాసరి సైదులు, ఉప్పుం సత్య నారాయణ, కంచెర్ల వెంకన్న, నర్రా పాపయ్య, కర్నె రమణారెడ్డి, సక్రు నాయక్, దాసరి శ్రీను, జటావత్ హరినాయక్, తుమురుకోటి వెంకన్న, కుందూరి శ్రీనివాసరావు, షాబొద్దీన్, కత్తి లక్ష్మారెడ్డి, కత్తి సైదిరెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పగిడి మర్రి యల్లయ్య, ముజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.






## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్: ఎస్ఐ లక్ష్మయ్య

మిర్యాలగూడ, మే 23 (ప్రభాతవార్త)



అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారంమిర్యాలగూడ రూరల్ పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ం..మి ర్యాల గూడ మండలం తక్కెళ్లపాడ్, కాల్వపల్లి గ్రామ శివారుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్నసమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా రెండు ట్రా క్టర్లు పట్టుబడినట్లు పేర్కొన్నారు. పోలీ సులను చూసిడ్రైవర్లు ట్రాక్టర్లను వదిలి పారిపోగా, రిజిస్ట్రేషన్ నెంబర్లు అధారంగా తక్కెళ్లపాడ్ గ్రామానికి చెందినచౌగాని దశరథ, కాల్వపల్లికి చెందిన గోవిందు శ్రీనివాస్‌లుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్నదానం



మోతె మే 23 (ప్రభాత వార్త.

.శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ మానసిక వికలాంగుల అనాథ విద్యార్థులకు మోతె గ్రామానికి చెందిన కందిబండ దామోదర్ రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శుక్రవారం కోదాడలో అన్నదానం చేశారు. విద్యార్థులకు ఒక్కరోజు అన్నదానం చేయాలని అడగగానే స్పందించి, మానసిక వికలాంగుల అనాథ విద్యార్థులకు వారికి మీ ప్రేమను పంచి అన్నదానం చేయడం సంతోషకరమని, నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థలో 40 మంది మానసిక వికలాంగులు ఉన్నారని, ఆశ్రమంలోని పిల్లల వద్ద పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజులు, ఆత్మీయుల జ్ఞాపకార్థాలు జరుపతలుచుకున్నవారు 8500241605 నెంబర్ సంప్రదించాలని వారు కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ చేసిన మోసాలను ఎండకట్టి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి.శుక్రవారం నార్కట్ పల్లి వివేర హోటల్‌లో ఆగిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని జిల్లా మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన నాయకులకు తగిన సూచనలను అందజేశారు.జగదీష్ రెడ్డిని కలిసిన వారిలో మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ , ప్రసన్న రాజు,మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి చిరుమర్తి యాదన్న, కట్టంగూరు మండల మాజీ అధ్యక్షుడు కొండల్, మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి....

## అభివృద్ధి చేయలేకనే మీడియా సమావేశాలు



**.ఆలేరు మే 23 ప్రభాతవార్త**

బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, గుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య పై కాంగ్రెస్ పార్టీ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని , అభివృద్ధి చేయలేకనే మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని బి.ఆర్. ఎస్. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్ యాదవ్ లు మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలో రహదారి బాంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని, దీంతో ప్రజలలో వ్యతిరేకత ఏర్పడిందనే భయం వచ్చిందన్నారు. , మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కట్టడంతోనే నీళ్లు వస్తున్నాయని, 100 చెరువులు నింపామని గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటన్నారు. కొలనుపాక, బచ్చన్నపేట వెళ్లే దారిలో బ్రిడ్జి మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాయంలోనే నాలుగున్నర కోట్ల రూపాయలతో టెండర్ వేసి శంకుస్థాపన చేశారని, అభివృద్ధి పేరుతో శిలాఫలకం వేసి పనులు ప్రారంభం కాలేదని మండిపడ్డారు. వాగు ఉధృతంగా ప్రవహించడంతో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని, మళ్లీ వర్షాకాలం ప్రారంభ0 కానుందని, ఒక్క రోజు మాత్రమే కాంట్రాక్టర్ పనిచేశారన్నారు. ఎప్పుడు పనులు ప్రారంభిస్తారో పత్రికా ముఖంగా వెల్లడించాలన్నారు. గ్రామాలలో తడి చెత్త, పొడి చెత్త తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ లేక ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉందని, దుర్గంధంతో ప్రజలు సిజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని, గ్రామపంచాయతీల వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు గమనించాలని స్పష్టం చేశారు. స్థాయికి మించి కాంగ్రెస్ పార్టీ విమర్శలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ లు బక్క రాంప్రసాద్, ఏ సీ రెడ్డి మహేందర్ రెడ్డి,మండల సెక్రటరి జెనరల్ రచ్చ రాంనర్సయ్య,మాజి వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు,జెల్లీ నర్సింహులు, మామిడాల భాను,కందుల రామన్, యూత్ అధ్యక్షులు ఐలి కృష్ణ,కాంతి మహేందర్,ఎండీ ఫయాజ్, గంగాధరి సుదీర్, తదితరులు పాల్గొన్నారు.

## వీధిదీపాలు వెలగక ఇక్కట్లు

**హుజూర్‌నగర్ రూరల్,మే23,ప్రభాతవార్త:**

మండలంలోని గోపాలపురం లో పలు వార్డులలో వారం రోజులుగా వీధిదీపాలు వెలగకున్న గ్రామపంచాయితీ సిబ్బంది పట్టించుకోవటంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చీకటిపడితే గ్రామంలో ని పలు వార్డులు అంధకారంలో ఉంటున్నాయని వర్షాలకారణంగా రాత్రి సమయంలో విషసర్పాలు సంచరిస్తున్నాయని,గ్రామశివారులో నివసిస్తున్న ప్రజలు విధి దీపాలు లేక దొంగల భయంతో హడలెత్తిపోతున్నామన్నారు.వేసవికాలం కావడంతో దొంగలు అర్ధరాత్రి ఇళ్లలోనికి జొరబడి నగదు నగలు విలువైన వస్తువులను దొంగిలించుకపోయే ప్రమాదం ఉన్నందున రాత్రంతా ప్రజలు మేల్కొంటూ తమ ఇండ్లకు గస్తీ కాస్తుమన్నారు. వీధిదీపాల సమస్యను పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు తెలియపరచినప్పటికీ నిర్లక్ష్యంగా ఉన్నారని గ్రామానికి చెందిన న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు.ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేసే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

## టిజెఎఫ్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**చండూరు,23మే,ప్రభాతవార్త:**

ఈ నెల 31న హైద్రాబాద్‌లోని జలవిహార్‌లో జరిగే తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను విజయవంతం చేయాలని టియు డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.శుక్రవారం సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశం చండూరు మున్సిపల్‌కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర సాధనలో టిజెఎఫ్ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల హక్కులసాధనకోసం వారిపక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని హామీ ఇచ్చారు.అనంతరం రజతోత్సవ సభ గోడపత్రికను ఆవిష్కరించారు.టియుడబ్ల్యూజె నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, నల్లగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గురునాథం,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి రాము, బోయపల్లి రమేష్,గునగంటి యాదయ్య,వరకాల అశోక్,నాగిళ్ల శంకర్,సుధాకర్,రవి,శంకర్, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలునకు సహస్రనామ ఫలపుష్పార్చన



**హుజూర్‌నగర్ రూరల్,మే23,ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ శాల్మలి కంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణు గోపాలస్వామి దేవస్థానం లో బహుళ ఏకాదశి సందర్భంగా సహస్రనామ ఫలపుష్పార్చన ను అర్చకులు కనుల పండుగగా



నిర్వహించారు.శుక్రవారం ప్రదాన ఆలయంలో నిత్యకైంకర్యాల అనంతరం ఆలయ వాకిలి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆసనంపై స్వామి వార్లను అలకరించి 32వ సహస్రనామ ఫలపుష్పార్చన కార్యక్రమాన్ని జరిపి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఫలపుష్పార్చన కార్యక్రమాన్ని ఏపీ లోని శ్రీకాళహస్తి వాస్తవ్యులు తిరువెంగళ ఆనందాచార్యులు-అరవింద దంపతులు జరిపించారు. ఈ సంధర్భంగా బెంగుళూరుకు చెందిన ఈతెష్-శ్రావ్య లు భక్తులకు అన్నప్రసాధ వితరణ గావించారు.అనంతరం గోపూజ ను జరిపారు. గోపూజ లో ములుగు భాస్కం-వీణా,చాపల నరేందర్ -అనిత,చలమంచల రామారావు-మంగమ్మ , తెడ్ల ప్రభాకర్‌రావు-పల్లవి ,మంచాల శ్రీధర్ -కవితా , గింజల నరేందర్‌రెడ్డి -వాసంతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు, తిపిరిశెట్టి హరీష్, కోల కృష్ణప్రసాద్,గంధం అంజయ్య,వేముల నరసింహారావు,పెనుబెల్లి హనుమంతరావు, మేరిగ కవిత,ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,కొత్త ప్రవీణ్ , యరగాని గోపాలం, యరగాని వెంకటేశ్వర్లు, బాలబోయిన వెంకటేశ్వర్లు,పొదిల సైదులు,ముడుంబై లక్ష్మి,అనసూర్యమ్మ, పుష్ప,సత్యవతి,నందిని,కావ్య,కవిత భక్తులు పాల్గొన్నారు.

## సైదులకు దళితరత్న అవార్డు

**నేరేడుచర్ల మే 23 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుడునేరేడుచర్ల మండలం పత్తేపురం గ్రామానికి చెందిన అరే చిన్న సైదులు దళిత రత్న అవార్డుకు ఎంపిక కాగా సికింద్రాబాద్ ప్యారడైజ్ క్లాసిక్ గార్డెన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటక రాజు చేతుల మీ దుగా అందుకున్నారు, ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ దళిత హక్కుల ఆత్మగౌరవం కోసం పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నందుకు గాను గర్వంగా ఉందని కొన్ని సంవత్సరాలుగా దళిత బిసి ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హక్కుల కోసం పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూన్న నా సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసి సన్మానించడం ఆనందదాయకమని పేర్కొన్నారు, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు అవార్డుని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రతి పేద మైనార్టీ దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడు తానని అన్నారు

## ఎస్ ఐ గా సందీప్ రెడ్డి బాద్యతల స్వీకరణ

**చింతలపాలెం ,మే 23 ,ప్రభాతవార్త :**




చింతలపాలెం ఎస్ ఐ గా సందీప్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతం లో పనిచేసిన అంతిరెడ్డి రెండునెలల క్రితం లంచం తీసుకుంటూ ఏసిబి అదికారులకు చిక్కాడు. జిల్లాలో సమస్యాత్మక మండలం అయినప్పటికీ మండలంలో పని చేయటానికి!!!ఎవ్వరికీ పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఈ స్థానం ఖాళీగానే ఉంది!!!. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో!!!నల్గొండ వన్ టౌన్ నుండి చింతలపాలెం ఎస్సైగా బదిలీపై వచ్చిన సందీప్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు.




# 31న హైద్రాబాద్‌లో జరిగే టిజెఎఫ్ రజతోత్సవ సమావేశం జయప్రదం చేయాలి



**హుజూర్‌నగర్‌టౌన్ మే 23 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో జరిగే టిజెఎఫ్ రజతోత్సవ సమావేశాన్ని జయప్రదం చేయాలని టియుడబ్ల్యుజె జర్నలిస్ట్ యూనియన్ సూరా ్యపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో టిజెఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను స్థానిక జర్నలిస్ట్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో టిజెఎఫ్, జర్నలిస్ట్‌ల పాత్ర ఎంతో ఉందని, అనేక ఉద్యమాలను తమ కలంతోతెలంగాణ ప్రజలను చైతన్యపరిచిన చరిత్ర టిజెఎఫ్‌దన్నారు. టిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్ట్‌లహక్కుల కోసం ఎనో ్న పోరాటాలు, ఉద్యమాలు చేసిన చరిత్ర టిజెఎఫ్‌కు ఉందన్నారు. 31న జరిగే హైద్రాబాద్ సమావేశానికి జర్నలిస్ట్‌లు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పి.శ్యాంసుందర్‌రెడ్డి,జాతీయ కౌన్సి ల్ సభ్యులు జి.సురేష్‌గౌడ్,హుజూర్‌నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు త్రిపురం రమేష్‌రెడ్డి,దుగ్గి ఉషశ్రీ,దొంతగాని రాజారమేష్,ధూళిపాళ శ్రీనివా సరావు,ఎస్‌ఎం.రఫీ,వట్టికూటి మహేష్,జెట్టి తేజస్,ఒగ్గు విశాఖ,బొడ్డు గోవిందరావు,కీతా సుధాకర్,తేళ్ల రవి తదితర నాయకులు పాల్గొన్నారు.



## గొర్రె వీరబాబు మృతికి సంతాపం

**హుజూర్‌నగర్‌టౌన్ మే 23 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు అనారోగ్యంతో శు క్రవారం మరణించగా బిఆర్‌ఎస్ పార్టీ, రాజీవ్ ఆటో యూనియన్ నాయకులు, ఇతర సంఘాల నాయకులు ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడిగా ఎదుగుతున్న గొర్రె వీరబాబు అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందటం బా ధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, 14, 15 వార్డుల ఇంఛార్జ్‌లు అల్వాల నరేష్,కోలపూడి చంటి,నెమ్మోజు లక్ష్మాచారి,వసంత్,గోపి,సాగర్,రాధ,బాబు,ద గ్గుపాటి బాబూరావు,రాజీవ్ ఆటోయూనియన్ అధ్యక్షుడు హుస్సేన్,ఉపాధ్యక్షుడు రెడపంగు రాము,కస్తాల రవి,కల్లూరి భీమయ్య,తిరుమలనాయుడు,నిజాం,హబీబ్, యాసిన్,బొమ్మకంటి వెంకన్న,అహ్మద్,పొదిల తిరపయ ్య,కస్తాల దిల్,కిరణ్,శీలం వెంకీ,ములకలపల్లి రాంబాబు,గొబ్బి రాము,మెరిగ సాయి,షేక్ అన్ను తదితరులు పాల్గొన్నారు.

# తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించేందుకు కృషి

## డిఇఓ కందుల

రాజాపేట మే 23 (ప్రభాతవార్త)

ప్రాథమిక పాఠశాల స్థాయిలో పిల్లలు వారి తల్లిదండ్రుల లక్ష్యాలు నెరవేరేందుకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ప్రతి పాఠశాలకు కనీసం ఐదు ఉపాధ్యాయులు ఉండేలా సిఫారసు చేసినట్లు, శిక్షణ లోని అంశాలను తరగతి గదిలో అమలుచేసి ప్రాథమిక స్థాయి విద్యలో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కోసం గట్టి పునాదివేయాలని, దేశ బంగారు బాటకు దోహదపడుతుందని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ అన్నారు. రాజాపేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయులు నిబద్ధతతో విధులు నిర్వహించాలని, విద్యార్థులకు మంచి నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు. ప్రతి



విద్యార్థి ధారాళంగా చదవాలని, గణిత పరిక్రియలు సులభంగా నేర్చుకునేలా ప్రోత్సహించాలని, దానికి అనుగుణంగా బోధనా మెలుకువలు ఈ శిక్షణ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాల ను తనదిగా భావిస్తూ విద్యార్థుల నమోదు పెంచుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమం గూర్చి వివరించారు. మండలంలో జరుపుతున్న బడిబాట కార్యక్రమం, చేసిన కార్యక్రమాల గూర్చి డీఈఓ కు వివరించారు. రాజపేట మండలంలో గత ఏడాది పాఠశాల పనితీరు, ప్రస్తుత శిక్షణ తరగతులు చక్కగా కొనసాగుతున్నాయని డీవో సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంఈఓ చందా రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోనే రాజపేట మండలం ఆదర్శంగా ఉందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా డిఇఒ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులచే నేరుగా చర్చించారు. కష్టపడుతూ ఇష్టంగా బోధన చేయాలని డిఇఒ అన్నారు. గత విద్యా సంవత్సరం సింగారం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సరితను డిఈఓ అభినందిస్తూ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒకరికి మించి ఒకరు మండలంలోని పాఠశాలల వారు ఓటపోటీగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గత విద్యా సంవత్సరం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి వల్ల ఈ విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, జే. ప్రభాకర్, ఎంఆర్పీ లు నమిల భరత్ కుమార్ గౌడ్, జే. కరుణాకర్, జే. మహేందర్, ఎస్. శ్రీధర్, కె. నరేష్, రాజ రాజేశ్వరి , కె. సరిత తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల నిర్వహణ సందర్భంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ చందా రమేష్ ను డిఇఒ ప్రశంసించారు.

## అర్జున్ ప్రథమ వర్ధంతి

రాజాపేట, మే 23 (ప్రభాతవార్త)

రాజపేట మండలం దూది వెంకటాపురం లో ఐ ఎఫ్ టి యు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు నీల అర్జున్ ప్రథమ వర్ధంతి సభ ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ముందుగా అర్జున్ స్మారక స్థూపం పై సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ జెండాను ఆవిష్కరించారు.అమర వీరులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు.అనంతరం జరిగిన సభలో అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ లు మాట్లాడుతూ, నీల అర్జున్ పార్టీ పట్ల విశ్వాసంగా పనిచేశాడని,వృత్తి రీత్యా భవన నిర్మాణ కార్మికునిగా జీవితాన్ని కొనసాగిస్తూనే ప్రజా ఉద్యమాలలో మొక్కవోని ధైర్యంతో గురుతరమైన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వర్తిస్తూ, కళాకారునిగా తన గళాన్ని అనేక సందర్భాలలో ప్రజల ముందు ప్రదర్శించాడని కొనియాడారు. కేంద్రంలో ఉన్న బీ జే పీ మోడీ,అమిత్ షా ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో కమిట్మెంట్ అయి, నక్సలైట్ అన్నలను చంపుతానని, దేశాన్ని,దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు భాజాప్తిగా దోచిపెడతామని చెప్పడమంటే ఈ దేశం,ప్రజల పట్ల ఉన్న విశ్వసనీయత ఎవరి ప్రయోజనాల కోసమో



తేటతెల్లం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య, గడ్డం మంకయ్య మామిడాల బాల మల్లేష్, ఎర్ర మల్లేష్,కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి కుటుంబ సభ్యులు నీల జీవిత భాగస్వామి నీల అంజమ్మ,అల్లుడు ఉచంతల బాబు,కుమార్తెలు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి కి మహేష్ జన్మదిన శుభాకాంక్షలు

రాజాపేట, మే 23 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి, సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి హైదరాబాదు ఆయన నివాస గృహంలో ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్

తుర్కపల్లి ,మే 23 (ప్రభాతవార్త)



తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గద్దె కరుణాకర్ రోడ్డు ప్రమాదంలో కాలుకు శస్త్ర చికిత్స కావడంతో రాష్ట్ర ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి శుక్రవారం పరామర్శించారు ఈ కార్యక్రమంలో దేవరుప్పల మల్లేష్, ధ్యాన బోయిన మల్లేష్ ,ఎరుకల వెంకటేష్ గౌడ్, జేరిపోతుల చంద్రయ్య, ధ్యాన బోయిన నవీన్, కార్తీక్, గొప్ప కొండల రెడ్డి, ధ్యాన బోయిన బొంతయ్య, ప్రవీణ్ ,గుజ్జుక రామచంద్రయ్య, పోశయ్య, బండారి శీను పాల్గొన్నారు

## ఫహల్గామ్ హత్యలపై విచారణ జరపాలి!

రాజాపేట, మే 23 (ప్రభాతవార్త)

ఫహల్గామ్ "ఉగ్ర" హత్యలపై పూర్తి స్థాయి జ్యూడీషియల్ విచారణ జరిపించాలని,అమెరికా ట్రంప్ ప్రభుత్వానికి మోకరిల్లవద్దని,ఆపరేషన్ సింధూర్లో దాగివున్న అసలు నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని,ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని బీ జే పీ మోడీ, అమిత్ షా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మే 25 న కె బి ఆర్ ఫంక్షన్(గుండ్లగూడెం రైల్వే గేట్)హాల్ లో జిల్లా సదస్సు ను జయప్రదం చేయాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ కోరారు.శుక్రవారం సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. బీ జే పీ మోడీ,అమిత్ షా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని గడువులు పెడుతున్నారని, వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చినా దేశాన్ని మాత్రం ఏ మాత్రం అభివృద్ధి చేయలేకపోయారని,పైగా దేశంలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపదను,ప్రజల ఆస్తులను అంబానీ, అదానీ తదితర బడా బడా కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా దోచిపెడుతున్నారని ఈ దోపిడీని, అడవులను, అటవీ సంపదను కాపాడాలని పోరు చేస్తున్న ఆదివాసీలను, మావోయిస్టులను కాల్చి ఛాంపుతున్నారని, ఫహల్గామ్ లో నలుగురు ఉగ్రవాదులు 26 మందిని చంపితే ఆ నలుగురిని నేటికీ పట్టుకోలేని ప్రభుత్వం దేశ పౌరులైన ఆదివాసీలను, మావోయిస్టులను సజీవంగా పట్టుకొని కాల్చి చంపడం ను అసాధారణ విజయంగా మాట్లాడుకోవడం ఎంత అమానవీయమో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. డోనాల్డ్ ట్రంప్ చెప్పితే యుద్ధం ఆపిన మోడీ ప్రభుత్వం, మావోయిస్టులు ఆపరేషన్ కగార్ ను ఆపి శాంతి చర్చలు జరపాలని కోరితే లేదు నక్సలైట్లను ఈ దేశంలో లేకుండా చేస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో కూడా ప్రజలు ఆలోచించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిర బోయిన కొమురయ్య, రేగు శ్రీశైలం, బుగ్గ నర్సింహులు, ఎమ్మ బాలరాజు, బుగ్గ కొమురయ్య,గజం కిష్టయ్య, బండి సిద్దులు, బైకని బిక్ష పతి, జూకంటి చంద్రయ్య, దయ్యాల రవి, పుప్పాల మల్లేష్, బొద్దు మహేష్, కోయ కృష్ణ పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## ఆలయాలు దర్శించుకుంటూ నగర సంకీర్త

రాజాపేట, మే 23 (ప్రభాతవార్త)



ఆలయాలు దర్శించుకుంటూ నగర ప్రధాన వీధులలో హరే రామ నామ జపంతో రాజపేట మండల కేంద్రంలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్, ఆడెపు శేఖర్, కూనూరు బిక్షపతి, నంగునూరు రాజు, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమాల్ని నిర్వహించారు.

## కరపత్రం ఆవిష్కరించిన డీఈవో

రాజాపేట మే 23 (ప్రభాతవార్త)



పారుపల్లి ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి ఫలితాలు, పాఠశాలలో అమలవుతున్న విద్యాబోధన తీరు విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సాధించిన విజయాలను, ఉపాధ్యాయుల వివరాలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో బడిబాట నిర్వహణ పట్ల డిఈఓ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శశికుమార్, బొందుగుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. ప్రభాకర్, నమిల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నమిల భరత్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పేదల భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి



రాజాపేట, మే 23 (ప్రభాతవార్త)

మండలంలోని చల్లూరు గ్రామంలో గతంలో పేదలకు పంచిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొల్లూరు రాజయ్య, మండల కార్యదర్శి చిగుళ్ల లింగం లు డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ. చల్లూరు 322 సర్వే నెంబర్ల లో నిరుపేదలకు భూములు 30 సంవత్సరాల క్రితం పంచారని ఆ భూములు గుట్టలు, రాళ్లు రప్పలుగా ఉండడంతో సాగు చేయలేక రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుట్టలను తొలుచుతూ రైతుల భూములను, అక్రమ పట్టాలు పొందారని రైతుల భూములను గుర్తించి రెవెన్యూ అధికారులు వెంటనే కొత్త పాసుపుస్తకాలు ఇచ్చి భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో స్థలం లేని వారికి ప్రభుత్వ స్థలం సేకరించి ఇండ్ల కొరకు పంచాలని డిమాండ్ చేశారు. పోట్టిమర్రి నుండి చల్లూరు గ్రామానికి వెళ్లే చెర్వు కట్ట ప్రమాదకరంగా మారిదని వెంటనే వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కే. మల్లేశం, ఉచ్చేంతల రామకృష్ణ, వి. ఐలయ్య, బొద్దు సురేష్, కోట బాల నరసయ్య, కోట మహేందర్,చిక్కుడు స్వామి, బడే మైసయ్య, కొమ్మూరు యాదగిరి పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం

*సూర్యాపేట టౌన్, మే 23 ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా స్వామి వారిని అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు విశేషంగా అలంకరించారు.శుక్రవారం కావటంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.అర్చకుడు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం స్వామి వారికి పుష్పాలంకరణ సేవ ఉంటుందని భక్తులు ఈ సేవలో పాల్గొని శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరు అని తెలిపారు.అనంతరం దేవాలయ నిర్మాణ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో కీ. శే ఉమ్మెంతల చక్రపాణి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయన విగ్రహానికి నివాళులర్పించి తదుపరి చకిలం సుదర్శన్ రావు సేకరించి రచించిన చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర (త్రిమూర్తి నివాస క్షేత్రం పిల్లలమర్రి) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల ఆహ్లాద రావు, హరి ప్రసాద్, జగన్నాథ రావు, వరప్రసాదరావు ,చక్రధర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్



గూకంటి రాజాబాబు రెడ్డి కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు, మల్లికార్జున్ ,శంకర్,గ్రామస్తులు రాపర్తి మహేష్ ,సోమగాని లింగస్వామి ,చెరుకుపల్లి శ్రీనివాస్ ,గడ్డం వెంకటేశ్వర్లు, సైదులు ,తూటిపల్లి సత్తయ్య ,అంక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన బోర్డు అధికారులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష కేంద్రాలను శుక్రవారం ఇంటర్ బోర్డు అధికారులు సందర్శించి పరిశీలించారు. ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీలు చకిలం హేమచందర్, చిత్రం యాదగిరిలు సూర్యాపేట జిల్లా కేంద్రం పరీక్ష కేంద్రాలతో పాటు నిమికల్,తుంగతుర్తి, నడిగూడెం, కోదాడ, హుజూర్నగర్,నేరేడుచర్ల పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా బోర్డు నిబంధనల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సి ఎస్ డి ఓ లు



అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరు కూడా సెల్ఫోన్లను అనుమతించకూడదని చెప్పారు.

## మంత్రి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాగారం మండల నాయకులు

*నాగారం మే 23 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా నాగారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బంజారాహిల్స్ లోని ఆయన నివాసం లో కలిసి పుష్ప గుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి ప్రజాసేవ చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాజుల వీరయ్య కడారి సోమయ్య కన్నెబోయిన అంజయ్య చిప్పలపెల్లి ఉపేందర్ దున్నపోతుల చంద్రశేఖర్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొమ్ము నరేష్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరబోయిన మహేష్ కిష్టయ్య శ్రీకాంత్ సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు కేటాయించడం పై హర్షం

*నూతనకల్.. మే 23 ప్రభాతవార్త...*

మండల పరిధిలోని గుండ్ల సింగారం శిథిల వ్యవస్థలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం కొరకు 13 కోట్ల రూపాయలు కేటాయింపు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బ్రిడ్జి నిర్మాణ అనుమతులు సాధించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కు శుక్రవారం వాహనదారులు ప్రజలు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు బొడ్డుపల్లి అంజయ్య గూగుల్ కృష్ణ నాయక్ దరిపెల్లి వీరన్న బాణాల సుదర్శన్ రెడ్డి బంటు బద్రి ములకలపల్లి గణేష్ బొల్లపల్లి సాయి సందీప్ వెంకట్ మల్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

చత్తీస్ గడ్ లో కేంద్ర బలగాలు చేపట్టిన నరమేధాన్ని తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.చత్తీస్ఘఢ్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్కౌంటర్ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చర్చలకు తాము సిద్ధమేనని మావోయిస్టులు పదేపదే చేసిన విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, చత్తీస్ఘఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టి అమానవీయంగా మావోయిస్టులను తుడిచిపెట్టే విధానాన్ని అనుసరిస్తున్నాయని విమర్శించారు. పైగా ప్రధాని, హోంమంత్రి ప్రకటనలు ఎన్కౌంటర్పై హర్షం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, హదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యగా చూడడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. మావోయిస్టులపై దాడుల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని విమర్శించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు చేపట్టాలని కోరారు

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*నూతనకల్.. మే 23 ప్రభాత వార్త.*

మండల పరిధిలోని గుండ్ల సింగారం బ్రిడ్జి నిర్మాణం కు కొరకు అనుమతులు సాధించిన ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఫోటోలకు శుక్రవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో గుండ్ల సింగారం బ్రిడ్జి వద్ద పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా శిథిలా వ్యవస్థలో ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల కృషితో 13 కోట్ల రూపాయలు కేటాయించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో దరిపెల్లి వీరన్న బండపల్లి సాగర్ చంద్రారెడ్డి బొడ్డుపల్లి అంజయ్య భూ రెడ్డి సంజీవరెడ్డి కొల్లు జనార్ధన్ దామోదర్ రెడ్డి వెంకన్న వెంకటయ్య నాగమల్లు అశోక్ రెడ్డి పసుల అశోక్ యాదవ్ రామచంద్రరావు దయాకర్ రెడ్డి శీను శ్రీకాంత్ మహేష్ విజయ్ మల్లయ్య చందు అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



## సూర్యాపేట డి ఎం హెచ్ ఓ కోటాచలంపై బదిలీ వేటు

*సూర్యాపేట టౌన్, మే 23, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆజమాయిషీ కోల్పోవడంతో జిల్లా లోని పలు ఆసుపత్రులల్లో ఖ్వాలిఫైడ్ (అర్హత లేని) డాక్టర్ లు లేకుండానే చికిత్స అందిస్తుండటంతో పలువురు ప్రాణాలు గాల్లో కలిశాయి.దీంతో జిల్లా వ్యాప్తంగా పలువర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మూడు రోజుల క్రితం ఐదుగురు సభ్యులు తో కూడిన కమిటీతో విచారణ జరిపించింది. అంతేకాకుండా పట్టణానికి చెందిన పలువర్గాల నాయకుల ద్వారా సీఎం ఓ కు పలు ఆరోపణలతో కూడిన ఫిర్యాదులు పంపించారు. విచారణ కమిటీ అందించిన నివేదిక ప్రకారం శుక్రవారం సూర్యాపేట డిఎంహెచ్వో కోటాచలాన్ని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది సూర్యాపేట ఇన్చార్జి డిఎంహెచ్వో గా రానున్న ఎల్బీనగర్ డిఎంహెచ్ఓ గా పనిచేస్తున్న పి చంద్రశేఖర్

## ఐకెపి కేంద్రాలను పరిశీలించిన అర్ డి ఓ.

*తిరుమలగిరి మే 23. ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట అర్ డి ఓ వేణుమాధవరావు శుక్రవారం పరిశీలించారు. రాజన్న కోక్యానాయక్ తండ,తొండ గ్రామంలో ధాన్యం కొనుగోలును, పుస్తకాల నిర్వహణను పరిశీలించారు. ధాన్యం ఎగుమతులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఆయన వెంట తహసిల్దార్ బి.హరిప్రసాద్, ఎపిఎం మధుసూదన్,వి ఓ ఎ సంధ్య, రైతులు ఉన్నారు.

## తాహసిల్దార్ కు సన్మానం

*నాగారం మే 23 ప్రభాత వార్త*



నాగారం మండల తాహసిల్దారు గా పనిచేసినా బ్రహ్మయ్య బదిలీపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు బదిలీ పై వెళ్తుండగా శుక్రవారం నాగారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ షాహిని బేగం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాల శాలువాలతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమే అని అన్నారు. ఎక్కడ పని చేసిన ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ మండల ప్రణాళిక సంఘం అధికారి చింతామణి రమేష్ జూనియర్ అసిస్టెంట్ మహేశ్వరి శోభ సతీష్ వెంకన్న అంజయ్య రామనర్సయ్య రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం
## ఒకరు మృతి.. మరొక్కరికి తీవ్ర గాయాలు

*చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త*

కొన్ని నిమిషాల్లో పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్తుండగా అంతలోనే విషాదం చోటు చేసుకున్న సంఘటన చౌటుప్పల్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ మండలం అల్లాపురంకు చెందిన అర్గం మహేందర్‌రెడ్డి వివాహం వలిగొండ రోడ్డులో గల ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. అదే గ్రామానికి చెందిన చెందిన గూడూరు బుచ్చిరెడ్డి(59), పక్కీరు అల్వాల్‌రెడ్డితో కలిసి అల్వాల్‌రెడ్డి మోటార్ సైకిల్‌పై వలిగొండ రోడ్డులో గల ఎస్ఎంరెడ్డి గార్డెన్స్‌లో అల్లాపురం నుంచి వెళ్తున్నారు. వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం దాటిన తర్వాత రోడ్డు నిర్మాణంలో ఉన్న కల్వర్టు వద్ద ముందు వెళ్తున్న మోటార్ సైకిల్‌ను అదే వైపు వెనుకనుంచి వచ్చిన లారీ ట్యాంకర్ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెనుకాల కూర్చున్న బుచ్చిరెడ్డి ఒక్క సారిగా ఎగిరి కింద పడిపోయాడు. అదే సమయంలో కింద



పడిపోయిన బుచ్చిరెడ్డిపై నుంచి ఢీ కొట్టిన లారీ ట్యాంకర్ వెళ్లడంతో తీవ్ర గాయాలకు గురై ప్రమాద స్థలంలోని మృతి చెందాడు. మోటార్ సైకిల్ నడుపుతున్న అల్వాల్‌రెడ్డి ఎగిరి రోడ్డు పక్కకు పడిపోవడంతో కుడి చేతికి, వీపుకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. దర్యాప్తు జరుపుతున్నారు.

# పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23*

జిల్లాలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ నార్కట్పల్లి మండల ఏడవ మహాసభ లిటిల్ ఏంజిల్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై సిపిఐ జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగిస్తూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ,ఎస్ ఎల్ బి సి సొరంగం, ధర్మారెడ్డి పల్లి కాలువ పూర్తికి నోచుకోలేక పోయాయని ఆయన విమర్శించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు కాలువల పూర్తికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్తో శాంతి చర్చలు జరుపుతు ,దేశ పౌరులైన నక్సలేట్లతో చర్చలు జరపకుండా ఎన్కౌంటర్ల పేరుతో హత్య చేయడం తగదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సామాజిక ,రాజకీయ, ఆర్థిక కోణంతో శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీలకు కట్టబెట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సామాన్యులు వాడే ప్రతి వస్తువు పైన జిఎస్టి పేరుతో ప్రజలను దోపిడీ చేస్తూ పరిపాలన చేయడం సిగ్గుచేటు అని ఆయన



విమర్శించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నార్కట్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అక్కెనపల్లి నుండి ఆకారం వరకు ఆసిఫ్ నహర్ కాల్వ పూర్తికి నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, బి కే ఎం యు నియోజకవర్గ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి వంగాల నాగయ్య, అలకుంట్ల నరసింహ, పులసాని అనంతరెడ్డి, దుబ్బ నరసింహ, సిలువేరు వెంకట్ రాములు, ఏనుగుల యోగేంద్ర రెడ్డి గోపాల్ రెడ్డి, బోడ మల్లేష్, తోడుసు సైదులు, సంగిశెట్టి రాణమ్మ, పెండ్యాల పద్మ, మంటిపల్లి సైదమ్మ ,వస్కుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# దివ్యమైన తెలంగాణను దివాళా తీస్తున్నారు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23*

పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీచేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండి నేడు ఆయన అవినీతి బట్టబయలైందని, ఎవరెన్ని పాపాలు చేసినా చివరికి ధర్మమే గెలుస్తుంది మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో లకిసి పాల్గొని మాట్లాడుతూ



యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఈడీ నమోదు చేసిన చార్జిషీట్ తో సీఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైంది. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయింది. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సీఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరింది. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఈడీ కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి - పొంగులేటి తరహాలో చీకట్లో బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటాడా ??ఈడీ, కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా ? లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్ లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందని పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సీఎం కుర్చీ ఎప్పుడు కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ వ్యూహులు ఒక్కసారిగా ఎగిరిపోయినై. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయి. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని ఎద్దేవా చేశారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందని అన్నారు. సరైన సమయంలో సరైన విధంగా ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, యానాల అశోక్ రెడ్డి, కొండూరు శంకర్ తదితరులు.




## మెగా వైద్య శిబిరం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23*



మండలంలోని చెరువుగట్టు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వైద్యుల సహకారంతో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 7 విభాగాలకు చెందిన వైద్య నిపుణులు గ్రామస్తులను పరీక్షించి రోగులకు అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ఈసీజీ. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ పరీక్షలు నిర్వహించి 200 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బాలకృష్ణకు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినేని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్ సింగ్ కూడగి, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మోహన్ రావు, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ మారుతి శర్మ, క్యాంప్ ఇంచార్జి డాక్టర్ హర్షిత, డాక్టర్ శంకర్, డాక్టర్ మోనిక, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్. విష్ణు ప్రియ, హెల్త్ అసిస్టెంట్ నాగేష్, పిఆర్ఓ చంద్రశేఖర్, గోపాల్, స్వామి, యాదగిరి రెడ్డి, సైదులు, ఓం ప్రకాష్, నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ టెక్నీషన్స్, ఫార్మసిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## మాండ్రలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23*




రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మాండ్ర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొండ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మలక్‌పేట యశోద హాస్పిటల్, సంతోష్ నగర్ శ్రీ నేత్రాలయం వైద్యులచే ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు కంటి పరీక్షలను నిర్ధారణ చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మేజర్‌గా ఇబ్బందులు ఉన్నటువంటి రోగులను మరోసారి పరీక్ష చేసి ఉచితంగా వైద్య సౌకర్యాలు కూడా కల్పిస్తామని వైద్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండ అంజిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి ,తాజా మాజీ సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, గుండె రవి ,శ్రీకాంత్ రెడ్డి ,రాకేష్, గుండు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ము 23*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య స్థానిక నాయకులతో కలిసి హైదరాబాదులోని ఆయన నివాసంలో మంత్రిని గౌరవపూర్వకంగా కలుసుకుని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, శ్రీపతి గణేష్, ఎల్లెందుల లింగస్వామి తదితరులు ఉన్నారు.

# వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలి

## చర్చా వేదిక లో వక్తల డిమాండ్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలని, నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది.చర్చా వేదిక జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఐఎంఏ సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ల పై తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు.పేద అమాయక ప్రజలే లక్ష్యం గా నకిలీ డాక్టర్ లు, అర్హత లేని రేడియాలజిస్ట్ లతో స్కానింగ్ సెంటర్ లు నిర్వహించడం ఈ తతంగం అంతా ఆలస్యంగా వెలుగు లోకి రావడం నకిలీ డాక్టర్ లతో నిర్వహిస్తున్న ఆస్పత్రులను, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం ప్రజల చైతన్యం ఫలితమే నని అభిప్రాయ పడ్డారు.ఇప్పటి వరకు అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పలు ఆస్పత్రులను మెడికల్ మాఫియా డబ్బులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్,ఐఎంఏ అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జర్నలిస్ట్ లు,ప్రజా సంఘాలు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఏఎంఏ పోరాటం, నకిలీ ల ఉదంతం బాగోతాలను బహిర్గతం చేయడం తోనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై బదిలీ వేటు పడటం హర్షణీయమని



చెప్పారు.పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు నకిలీ డాక్టర్ లతో ప్రైవేట్ ఆస్పత్రులను నిర్వహిస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక నుంచి నకిలీ డాక్టర్ ల బెడద లేకుండా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజా చైతన్యం దిశగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇదే విధానాన్ని కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక సూర్యాపేట ప్రతినిధులు కుంట్ల ధర్మార్జున్,తండు నాగరాజు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజీవ్, ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, సైకియాట్రిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, కార్యదర్శి రమేష్ నాయక్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఐతబోయిన రాంబాబు,బంటు కృష్ణ, రాపర్తి మహేష్, షేక్ అహ్మద్ పాషా ఉయ్యాల నరసయ్య, మల్లికార్జున్, దుర్గం, బాలు, తండు వెంకటేష్ గౌడ్, రెడ్డి బిక్షం రూథర్, మామిడి శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని వినయ్, సూర్యాపేట పూర్వ మిత్ర మండలి అధ్యక్షులు బయ్య మల్లికార్జున్, సిపిఎం న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షులు మందారి డేవిడ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా నాయకులు రేపాక లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు నవిలే ఉపేందర్, ముద్ద బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల సమైక్య ఎన్నికలు

బీబీనగర్, మే 23 ప్రభాతవార్త



_:మండల కేంద్రంలోని సమైక్య కార్యాలయంలో శుక్రవారం మండల సమైక్య ఎన్నికల నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల నిర్వహణను పరిశీలించారు. మండల సమైక్య అధ్యక్షురాలుగా టీ. ప్రజావాణి, కార్యదర్శి డి. బాలమణి, కోశాధికారి ఏ. జ్యోతి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఐబి శ్రీనివాస్, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు, ఎంఎస్ఏ, గ్రామ సంఘాల అధ్యక్షులు ఉన్నారు.

# కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, మే23 ప్రభాతవార్త



మండలంలోని జనంపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై మల్లన్న స్వామి ఆశీసులు జనంపల్లి గ్రామం పై ఉండాలని గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ శుక్రవారం మల్లన్న స్వామిని వేడుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,నాయకులు జడ సంతోష్, బండ రంగారెడ్డి, నక్క నరేందర్ ,నల్ల సైదులు, చొప్పరి నరసింహ, మెడబోయిన మహేష్, పోషబోయిన ఆనందు, కరెంకొండ గోవర్ధన్, పోషబోయిన కుమార్ ,మెడబోయిన వేణు, వంగాల సాయి ,కుక్క సాయి, మెడబోయిన నరేష్, ఎండి ఇసుప్ ,పోష బోయిన నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది

# సూర్యాపేటలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలి

## నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి



సూర్యాపేట టౌన్, మే 23, ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య రంగంలో ప్రక్షాళన జరగాలని, నకిలీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో సూర్యాపేట వైద్య రంగానికి ఏ రోగం వచ్చింది.చర్చా వేదిక జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు,ఐఎంఏ సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు,ప్రజా సంఘాలు పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ల పై తనిఖీలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు.పేద అమాయక ప్రజలే లక్ష్యం గా నకిలీ డాక్టర్ లు, అర్హత లేని రేడియాలజిస్ట్ లతో స్కానింగ్ సెంటర్ లు నిర్వహించడం ఈ తతంగం అంతా ఆలస్యంగా వెలుగు లోకి రావడం నకిలీ డాక్టర్ లతో నిర్వహిస్తున్న ఆస్పత్రులను, ఆపిల్ స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీజ్ చేయడం ప్రజల చైతన్యం ఫలితమే నని అభిప్రాయ పడ్డారు.ఇప్పటి వరకు అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా పలు ఆస్పత్రులను మెడికల్ మాఫియా డబ్బులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారని ఇక వారి ఆటలు సాగవని తెలిపారు.తెలంగాణ మెడికల్ కౌన్సిల్,ఐఎంఏ అనుమతి లేకుండా నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జర్నలిస్ట్ లు,ప్రజా సంఘాలు, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక నుంచి నకిలీ డాక్టర్ ల బెడద లేకుండా పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రజా చైతన్యం దిశగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇదే విధానాన్ని కొనసాగించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక సూర్యాపేట ప్రతినిధులు కుంట్ల ధర్మార్జున్,తండు నాగరాజు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రాజీవ్, ఐఎంఏ అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, సీనియర్ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, సైకియాట్రిస్ట్ వైద్యులు డాక్టర్ శిరీష, కార్యదర్శి రమేష్ నాయక్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, ఐతబోయిన రాంబాబు, రాపర్తి మహేష్, ఉయ్యాల నరసయ్య, మల్లికార్జున్, దుర్గం, బాలు, తండు వెంకటేష్ గౌడ్, రెడ్డి బిక్షం రూథర్, మామిడి శంకర్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని వినయ్, సూర్యాపేట పూర్వ మిత్ర మండలి అధ్యక్షులు బయ్య మల్లికార్జున్, సిపిఎం న్యూడెమోక్రసీ జిల్లా అధ్యక్షులు మందారి డేవిడ్ కుమార్, డిటిఎఫ్ జిల్లా నాయకులు రేపాక లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు నవిలే ఉపేందర్, ముద్ద బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి..వాటిని సంరక్షించడి

## -మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త





పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని దత్తత తీసుకొని సంరక్షించాలనిమిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న చెరువు వద్ద 'ఉమెన్స్ ఫర్‌ట్రీ' అనేకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెరువు కింద ఉన్న మత్స్యసహకారసంఘ సభ్యులు చెరువు కట్ట పరిసరాలపై మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతని చేపట్టాలన్నారు.మిర్యాలగూడ పట్టణాన్ని కాలుష్య రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయ అవరణలో సంస్థల పరిధిలో విధిగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ, మెప్మా టిఎంసిబక్కయ్య, సిఓలు, అర్‌పిలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందించాలి

## -సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్నారాయణ్అమిత్ కోరారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మిర్యాలగూడ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, అర్‌పిలు తదితరులు పాల్గొన్నారు



# అధునిక బోధనా పద్దతులు అమలుపర్చేందుకు శిక్షణ తరగతులు

## -జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి

మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త

మారుతున్న కాలానికి అనుగుణంగా అధునిక బోధనా పద్దతులు అమలు చేసేందుకు ఉపాధ్యాయ శిక్షణలు ఎంతో ఉపయోగపడుతాయని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు.శుక్రవారం దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను సందర్శించారు.అనంతరం అయన మాట్లాడుతూ విద్యాశాఖ అదేశానుసారం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రతి ఉపాధ్యాయుడు ఐదు రోజులు శిక్షణ పొంది ఉండాలన్నారు. శిక్షణ అంశాలను పాధ్యాయుల నుండిఅడిగి తెలుసుకొని సమాధానాలు రాబట్టారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందుతున్న వసతులు, భోజన సౌకర్యాలనుపరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే గుణాత్మక విద్యను అమలు చేసి తల్లిదండ్రుల కోరికమేరకు అంగ్ల మాధ్యమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతృభాష తెలుగులో విద్యార్థులందరూ చదవడం, రాయడంవంటి నైపుణ్యాలు మెరుగు పర్చాలని, ప్రాథమిక స్థాయి పూర్తి అయ్యే నాటికి గణితంలో చతుర్విధ ప్రక్రియలుప్రతి విద్యార్థికి రావాలన్నారు. జూన్ 6 నుండి ఉపాధ్యాయులందరూ బడిబాటలో పాల్గొని అవాస ప్రాంతంలో ఉన్న బడిఈడు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యపై భరోసా కల్పించి నమోదు చేయించాలని అదేశించారు. వారి వెంట ఎంఇఒ బాలాజీనాయక్, అర్.వరలక్ష్మిలున్నారు.

## విత్తనాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



నకిలీ విత్తనాల తో రైతులు నష్టపోవద్దు, వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు సిద్ధమోతున్నారు, అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి, నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలి, నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దు అని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో కోరారు. సంభందిత అధికారులు అందరూ సమన్వయంగా పని చేసి రైతులకు నకిలీ వితనాలు సరఫరా జరగకుండా చూడాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నిర్మూలనకు అధికారులకు స్రృస్తమైన ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉందని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి అన్నారు. రైతులకు, వ్యవసాయానికి నష్టం కలిగేలా నకిలీ విత్తనాలు అమ్మితే అలాంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తాము, పిడి యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తాం అని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా ప్రాంతానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నది ఇక్కడ నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నది, ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘా తో నకిలీ విత్తనాలు నివారించాలి అని ఎస్పీ అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలి, గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలి అని ఆదేశించారు. రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ తెలిపారని, నాణ్యమైన కంపెనీ విత్తనాలు ఎంచుకోవాలి, లేబుళ్లు, ప్యాకింగ్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని , తక్కువ ధరకు వస్తున్నాయని గ్రామాల్లోకి వచ్చే మద్యవర్తుల వద్ద విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు, ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్స్ నుండి విత్తనాలు కొనుగోలు చేస్తే మంచిదన్నారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఎక్కువ మొత్తంలో విత్తనాలు కొనుగోలు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల గురించి, అనుమానిత బ్రోకర్లు, డీలర్ల గురించి పోలీసు వారికి, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ముంజలు అమ్మాలంటే మాముళ్లు ఇవ్వాల్సిందే

### ఎక్సైజ్ శాఖ సిబ్బంది దోపిడీ

### గీతా కార్మికులకు హుకుం

### ఇదేక్కడి చోద్యం అంటున్న గౌడన్నలు

### ముక్కున వేలేసుకుంటున్న సామాన్యులు

భువనగిరి - ప్రభాతవార్త

కాదేది మాముళ్ల వసూళ్లకు అనర్హం అనే చందంగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది వసూళ్ల పర్వం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. తాగినోళ్లే కడతారు తాళ్లపన్ను.. అనే సామెతకు బదులుగా తాటి ముంజలు అమ్మాలన్నా లంచం ఇవ్వాల్సిందేనంటూ కొంత మంది ఎక్సైజ్ శాఖ సిబ్బంది గీతా కార్మికులపై జులుం ప్రదర్శించడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ వసూళ్ల పర్వం సామాన్య ప్రజానికం సైతం ముక్కున వేలు వేసుకునేలా చేసింది. కల్లు గీయడంతో పాటు కుటుంబ జీవనోపాది కోసం కొంత మంది గీత కార్మికులు తాటి ముంజలను తెచ్చి రోడ్లపై అమ్ముకుంటూ జీవన పోరాటం సాగిస్తున్న గౌడన్నలకు ఎక్సైజ్ శాఖ సిబ్బంది బలవంతపు వసూళ్ల బెదిరింపులు తప్పడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయం సంస్థాన్‌నారాయణపురం మండలంలో చోటు చేసుకుంది. ఈ మండలానికి చెందిన గీతా కార్మికుడు రాజదానికి సమీపంలో తాటి ముంజలను అమ్ముకోవడానికి వెల్తుండగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది వెంబడించి అడ్డుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. మామూళ్లు ఇవ్వాల్సిందేనంటూ హుకూం జారీ చేయడంతో పాటు బాదిత గీత కార్మికులు నివ్వెర పోయారు. ఇప్పటికే రామన్నపేట ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో కల్తీ మద్యంను అరికట్టడంలో విఫలం చెందారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎక్సైజ్ శాఖ తాటి ముంజలను అమ్ముకునే గీత కార్మికులను వదలకుండా మామూళ్ల వసూళ్లకు పాల్పడిన సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సదరు గీతా కార్మికుడు తన జేబులో చిల్లి గవ్వ లేదని, కాళ్ల..వేళ్ల పడ్డా కనికరించకపోవడంతో గత్యంతరం లేక తెలిసిన వారి నుంచి ఫోన్‌పే ద్వారా డబ్బులు తెప్పించుకుని ఎక్సైజ్ కానిస్టేబుల్స్‌కు ఫోన్‌పే ద్వారా మామూళ్లను చెల్లించుకోవాల్సిన దుస్థితి రామన్నపేట ఎక్సైజ్ శాఖ అధికారులు దిగజారిపోయారు. రామన్నపేట ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపురం మండలాల పరిధిలో పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్న బెల్టు షాపులను నిరోదించాలంటూ సాక్షాత్తు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఇక్కడి ఎక్సైజ్ శాఖ సిబ్బంది మాత్రం అవేమి తమకు పట్టవన్న చందంగా వ్యవహారిస్తూ అందిన కాడికి బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి మామూళ్లు గుంజుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఎక్సైజ్ శాఖలో పెరిగిపోతున్న మాముళ్ల వేధింపులను నిరోధించడానికి ఏ మేరకు అడ్డుకట్ట వేస్తారో వేచి చూడాల్సిందే.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర


చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త

పాకిస్తాన్ ఉగ్రవాదంపై భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి ఆద్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఆపరేసన్ సింధూర్ విజయం త్రివిధ దళాలకు వందనం చేస్తూ పట్టణంలో తిరంగా యాత్రను చేపట్టారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ నుంచి వలిగొండ క్రాస్ రోడ్డు వరకు చేపట్టిన ఈ యాత్రకు బిజెపి రాష్ట్ర ఉపాద్యక్షులు గంగడి మనోహర్‌రెడ్డి, బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరై ర్యాలీని ప్రారంభించి ప్రసంగించారు. ప్రతి భారతీయుడు భారత సైన్యంకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల భిక్షం, రామనగోని శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కడారి కల్పన, అశోక్, బత్తుల జంగయ్యగౌడ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కృష్ణ, రామనగోని దీపిక, తడక సురేఖ, గోశిక నీరజ, ఆలే చిరంజీవి, చంద్రశేఖర్‌రెడ్డి, దిండు భాస్కర్, పోలోజు భాస్కరాచారి, వంశీ, మాదవి, పబ్బతి శేఖర్, తోకల సాయికుమార్, ఒరగంటి బాను ప్రకాష్, సురేష్, యాస అశోక్‌రెడ్డి, బర్మా నాగమణి తదితరులున్నారు.



## గాంజా రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

సంస్థాన్‌నారాయణపురం, మే 23 ప్రభాతవార్త




గంజాయి రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలని పోలీసులు పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ అధికారుల ఆదేశాల మేరకు నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం గంజాయి, డ్రగ్స్, బాల్య వివాహాలను అరికట్టాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత గంజా, డ్రగ్స్‌కు బానిసలై జీవతాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని, అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. బాల్య వివాహాలను సైతం అరికట్టాలన్నారు. కాగా పోలీసులు నిర్వహించిన అవగాహన దసస్సుకు ఐఎన్‌టియుసి నాయకులు మహ్మద్ చాంద్‌పాషా, గుండమల్ల బాలక్రిష్ణ, లింగస్వామి తదితరులు సంఘీభావం తెలిపారు.

## వైభవంగా అపర ఏకాదశి అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త





స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, గోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేం చేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో శుక్రవారం అపరఏకాదశి ఉత్సవ కార్య క్రమాల్లో భాగంగా మహనా ్యసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పంచామృత అభిషేకములు, పాలాభిషేకములు, సహస్రనామ అర్చనల ు,పాం ాయణములు, లక్ష్మి గణపతి హోమములు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జ రిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువ ర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచాం ్యలు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచా ర్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అమృత మిత్రులదే

### మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి

చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త

మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అమృత మిత్రులు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ భారత ప్రభుత్వం వారు ప్రారంబించిన ఎక్ పేడ్ మా కే నామ్ కింద మాతృమూర్తులకు ఘన నివాల్లు అర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత వాతావరణంలో వస్తున్న మార్పులను తట్టుకునేందుకు, పట్టణాల్లో పెరుగుతున్న వేడిని తగ్గించేందుకు బ్లూ గ్రీన్ మౌళిక సదుపాయాలను పెంపొందించుకునేందుకు అమృత మాఇత్ర కార్యక్రమం కింద మహిళా సంఘాల సభ్యుల చేత ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యర్కమాన్ని మొదటి దశలో గుర్తించిన చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో విరివిగా మొక్కలను నాటాలన్నారు. రెండో దశలో జూన్ 5వ తేదీ నుంచి ఆగస్టు 31 వరకు గుర్తించిన ప్రాంతాల్లో మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కా్రయరమకంలో మున్సిపల్ డిఈ రాములు, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, టిఎంసి కవిత, సిబ్బంది రేణుకుమార్, సునిల్, కమ్యూనిటి ఆర్గనైజర్లు, సంఘాల సభ్యులు తదితరులున్నారు.



## మంత్రి కోమటిరెడ్డికి యాదగిరి జన్మదిన శుభాకాంక్షలు



కట్టంగూర్, మే 23, ప్రభాతవార్త

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోమటిరెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉట్కూరు శ్రీను, కాపు గంటి గోపి, చిత్తలూరి లక్ష్మీ మ్రకాంత్ గౌడ్, ఐతగోని నర్సింహ పాల్గొన్నారు.

## పురుగు మందుల దుకాణం ప్రారంభించిన సండ్ర



తల్లాడ, మే 23, ప్రభాతవార్త

కేశవాపురం మాజీ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్, కేశవాపురం విడిసి చైర్మన్ వనిగండ్ల మాధవరావు లచే తల్లాడ లూర్దు మాత కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిద్ది వినాయక ట్రేడర్స్ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణంను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దొడ్డా శ్రీను, జివీఆర్, వనిగండ్ల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎర్రి నరసింహారావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, సాదం రమేష్, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, మన్నేపల్లి రామారావు, చుండూరు ప్రభాకర్, కట్టా నాగేశ్వరరావు, రావిలాల అప్పారావు, గడ్డం నాగేశ్వరరావు, పసుపులేటి రామకృష్ణ, వనిగండ్ల నరేష్, రంగిరెడ్డి రమేష్, చావా తిరుమలరావు, కట్టా కృష్ణమూర్తి, కట్టా శ్రీనివాసరావు, లింగయ్య, గోపయ్య, శ్రీను, వెంకటేశ్వరరావు, మిరియాల రాజశేఖర్, చావా రాజశేఖర్, ఆలస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరాలా కృషిచేయండి: డిఇఓ



తల్లాడ, మే 23, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు గ్రామాల్లో అధికారులను, ప్రజాప్రతినిధుల సహకారంతో బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ పిలుపునిచ్చారు. గత ఐదు రోజుల నుండి ఇక్కడ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఆరంభం నుండి ఉపాధ్యాయులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషిచేయాలన్నారు. విద్యా శాఖ మనుగడ సాగించాలంటే ఉపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అవసరమైతే తల్లిదండ్రులతో కలిసి చేరేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించే బాధ్యతను కూడా ఉపాధ్యాయులే తీసుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో కూడా చర్చించి ఎన్‌రోల్‌మెంట్ పెరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర ప్రసాద్, ఏంఎన్ఓ నరసింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి వర్యులు, నల్లగొండ జిల్లా వాసుల ప్రియతమ నాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, చిట్యాల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, వడ్డె భూపాల్ రెడ్డి తదితర నాయకులు కేక్ కట్ జేసి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీజడ్‌ఎటిసి దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, జెరిపోతుల హరత్, కొండూరు శంకర్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి ప్రసాద్, దోసపాటి కోటేశ్వర్, గంధం భాస్కర్, కొండల్ రెడ్డి, ఎస్.కె.సమ్మద్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, లింగాల రాములు, ఐతరాజు వెంకన్న, సర్వర్, చల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మహిళ మృతి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23

రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 04:45 నిమిషాల సమయంలో ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన లింగాల పాపమ్మ భర్త లింగయ్య వయసు 59 సంవత్సరాలు కులం: మాదిగ అయిన మహిళ ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని చెరువుగట్టు ఆర్చి వద్ద గల ఎన్‌హెచ్-02 రోడ్డుపై గల యూటర్న్ వద్ద రోడ్డు దాటుతుండగా అదే సమయంలో నల్లగొండ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నెంబర్ టిఎస్29టిబి9535 గల బస్సు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా తన బస్సును నడుపుతూ రోడ్డు దాటుతున్న పాపమ్మను ఢీకొట్టగా ఆమె రోడ్డుపై పడి తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుచుండగా మారగన మధ్యలోనే చనిపోంది. పాపమ్మ కుమారుడు లింగాల శంకరయ్య ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి ఎస్ఐ డి. క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఆలయంలో ప్రత్యేక పూజలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 23

హనుమాన్ జయంతి సందర్భంగా నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలో గల శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారునకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిని, బలాన్ని, కీర్తిని, ధైర్యాన్ని ప్రసాదించే హనుమాన్ నిరంతర సేవా భావం, ధైర్యం, భక్తిని స్మరించుకునే పవిత్ర రోజు నేటి విశిష్టతను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలదరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధర్మసమాజ్‌పార్టీ ముఖ్య సమావేశం



గట్టుప్పల్,23మే,ప్రభాతవార్త:

గట్టుప్పల మండలంలోని తెరట్‌పల్లి గ్రామంలో ధర్మసమాజ్ పార్టీని స్థానిక ప్రజలకు పరిచయం చేయడం, మండలస్థాయిలో విస్తరణపై చర్చించేందుకు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని నేతలు పాల్గొని పార్టీ అభివృద్ధి లక్ష్యాలపై చర్చించారు. ఈ సమావేశం పార్టీపై గ్రామస్తులకు విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు మండలస్థాయిలో సంస్థాగత బలోపేతానికి దోహపడి, పార్టీకి విజయవంతమైన ప్రయాణం కావాలని కోరుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా భీమనపల్లి మారయ్య మహారాజ్, పాల్గొనగా, కార్యక్రమంలో గట్టుప్పల్ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బర్గెల అజయ్ కుమార్ మండల కార్యదర్శి గూడపు మహేష్, మండల ఉపాధ్యక్షులు బరిగెల పరమేష్, సంపత్, వెంకటేష్. రవి మహారాజ్‌లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణి



గట్టుప్పల్,23మే,ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామానికి చెందిన బొల్లోజు జెన్నయ్య తండ్రి వీరయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి జెన్నయ్యకు మంజూరు అయిన .60వేల రూపాయల చెక్కును శుక్రవారం నామాపురం, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నామాపురం గ్రామ మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సురిగి వెంకటేష్, మద్ది లింగయ్య, తోటకూరి వీరయ్య, చెనగోని యాదయ్య, బొల్లోజు నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి గట్టుప్పల్ గ్రామశాఖ ఏకగ్రీవం



గట్టుప్పల్,23మే,ప్రభాతవార్త:

గట్టుప్పల తెలుగుదేశంపార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షులుగా బోళ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షునిగా పెద్దగాని రాములు, ప్రధాన కార్యదర్శిగా కోణం రాము, కార్యనిర్వాహన కార్యదర్శులుగా కర్నాటి యాదయ్య, బడుగు తిమ్మయ్య, వడ్డెపల్లి శంకర్, కార్యదర్శులుగా చింతకాయల శంకర్, సూరపల్లి నర్సిహ్మా, చిలువేరు రాజేష్, కోశాధికారిగా దుబ్బాక యాదయ్య నియమితులయ్యారు. వారందరికీ మండలశాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు.